ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH

Phone: Editorial—71127
Office: Three Lines—71128

Regd. No. H/SD-4

ఉదయం •

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు
1974 జనవరి 1 నుంచి

క్యాబినెట్	249 సెం. మీ. వరకు సెం. మీ. 18	4.40
కంట్రాక్టు	250 సెం. మీ. 12 నెలలకు	2.30
కంపెనీ టెండర్లు, కోర్టు నోటీసులు		5.50
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం. మీ.		4.40
ప్యానల్స్, క్యాబినెట్		22.00
కంట్రాక్టు 120 ప్యానల్స్ 12 నెలలు		27.50

(సర్‌చార్జి 20% అదనం)
వివరాలకు: ఆడ్వర్‌టైజ్‌మెంట్ మేనేజర్

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరా శాస్త్రి



సంపుటి : 15 సంచిక 31 • సికిందరాబాద్ 1—11—1974 శుక్రవారం • 4 పేజీలు : 18 పైసలు

అప్పర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌లో పేలుడువల్ల 43 మంది మృతి

మరి 36 మందికి గాయాలు : అల్లాబాద్ సమీపాన ఘోరప్రమాదం

న్యూఢిల్లీ, అక్టోబర్ 31 (పి టి ఐ) లెప్టులాన్ అక్కడికి చేరుకొన్నది.

అల్లాబాద్‌నుండి రైల్వేమెడికల్ బృందానికి ఉన్నతాధికారులు, డాక్టర్లు ప్రమాదస్థలానికి హుటాహుటిన వెళ్ళారు. స్థానిక సివిల్ పోలీసు అధికారులు కూడా వెంటనే అక్కడికి వెళ్ళారు

రైల్వేలాం ఉపమంత్రి శ్రీ జుటా సింగ్, రైల్వేబోర్డు సభ్యుడు శ్రీ వి. ఎస్. కాల్ స్పెషల్ ట్రెయిన్‌లో రిలీఫుండి ప్రమాద స్థలానికి బయలుదేరారు మరి కొందరు అధికారులు ప్రత్యేక విమానంలో వెళ్ళారు

లక్నోలోని రైల్వే భద్రతాదికారి శ్రీ హెచ్ ఎస్. కామత్ తన ప్రమాదం, నవంబర్ తొలుండి దర్యాప్తు జరుపుతారని ఉత్తర రైల్వే ప్రకటించింది.

రాష్ట్రపతి సంతాపం

ఈ ప్రమాదంపట్ల రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ తమ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

ఈ ప్రమాదంలో గాయపడినవారికి, మృతుల కుటుంబాలకు సహాయం చేయడానికి సర్వవిధాలా కృషి జరుగుతున్నదనే నా నమ్మకాన్ని వ్యక్తపరుస్తున్నట్టు రైల్వేమంత్రికి పంపిన సందేశంలో రాష్ట్రపతి పేర్కొన్నారు మృతుల కుటుంబాలకు తన సానుభూతి తెలియజేయవలసిందిగా ఆయన కోరారు

మృతుల కుటుంబాలకు, గాయపడినవారికి తమ సానుభూతి తెలుపుతూ రైల్వే మంత్రి సందేశం పంపారు. నష్టపడిన కుటుంబాలకు తక్షణంలోపే నష్టపరిహారం అందేలా చూస్తామని ఆయన అదేశాలు జారీచేశారు.

'అమెరికా విధానంలో మార్పు శూన్యం'

కిసింజర్ పర్యటనపై కమ్యూనిస్టుపార్టీ వ్యాఖ్య

న్యూఢిల్లీ, అక్టోబర్ 31 (పి. టి. ఐ.)

కిసింజర్ పర్యటనవల్ల భారతదేశంమీద యాంలో అమెరికా విధానం ఏమాత్రంమారలేదని మితవాదపు కమ్యూనిస్టుపార్టీ అభిప్రాయపడింది

ఈ పాంతంలో "ప్రధానమైన రాజ్యమనీ" మెదలైన రీతులలో భారత దేశాన్ని కిసింజర్ పొగిడినప్పటికి, మన జాతీయ శ్రేయస్సుకు సంబంధించిన ప్రధానమైన సమస్యలపై అమెరికా వెలువరి యదాతథం గానే ఉన్నదని పార్టీ కేంద్ర కార్యదర్శి పద్మనాభన్ ఎన్ కె. కృష్ణన్ అన్నారు

పాకిస్తాన్‌కు వేరుగా లేదా ఇరాన్ సౌదీ అరేబియాల గుండా ఆయుధాలు సరఫరా చేసే పనికి ఉండదనేది కిసింజర్ మాటన ప్రాయంగానూ కూడా చెప్పలేదని. దీగోగార్షియా స్థావరంవిషయంలో కిసింజర్ తమ వైఖరికి కట్టుబడి ఉన్నారని ఆయన అన్నారు

కిసింజర్ రిక్షాలో ఉన్నప్పుడే, పోర్టు గిల్, ప్రెసిడెన్ట్ ఇలలో దేశాలలో సి ఐ ఎ వి దోహపాత్ర గురించి వార్తలువెల్లాయని ఆందువల్ల భారతదేశ ఆందాళనగిరికి వ్యవహారాలలో అమెరికా జోక్యంచేసుకోబోదని హామీ పెదగా పరిగణనలోకి తీసుకోవలసిన పనిలేదనీ శ్రీ కృష్ణన్ అన్నారు

మన దేశంలో అమెరికా గుప్తసంస్థల పెట్టుబడికి అవకాశం కల్పించేదేని భారత అమెరికా సంయుక్త కమిషన్ ఏర్పాటు ఒప్పందాన్ని ఆయన సమర్థించారు

గ్రామపంచాయతీ ఆస్తుల వేలం

నిజామాబాద్ అక్టోబర్ 31 పిటిఐ

ఇక్కడికి నాలుగుమైళ్ల దూరంలోని కోడూరు గ్రామపంచాయతీకార్యాలయం తరాస్తిని, వస్త్రదరు జాతీయ నాయకులిన గాంధీ, నెహ్రూ, రాజేంద్ర ప్రసాద్ ఫొటోలతోసహా ఇంటి అద్దె బకాయిల వసూలుకోసం కోర్టు డిక్రీని అనుసరించి వేలం వేశారు

ఈ వేలం అమ్మకం ద్వారా వచ్చిన మొత్తం వెయ్యి నందరూపాయలను గత జూన్ నెలలో ఇక్కడి పెట్టడానికి వచ్చిన యాత్రికుల ఆతిథ్యానికి అద్దెకు తీసుకున్నది.

అప్పర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌లో పేలుడువల్ల 43 మంది మృతి

మరి 36 మందికి గాయాలు : అల్లాబాద్ సమీపాన ఘోరప్రమాదం

న్యూఢిల్లీ, అక్టోబర్ 31 (పి టి ఐ) స్లీపర్లు వెడుతున్న అప్పర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ట్రెయినుకు నేడు ఉదయం అల్లాబాద్ సమీపాన సంభవించిన ఘోర ప్రమాదంలో 43 మంది మరణించారు మరి 82 మంది గాయపడ్డారు.

24 మంది దేహాలు గుర్తు పట్టడానికి వీల్లేనంతగా కాలిపోయినవి

ఉత్తర రైల్వే కార్యాలయానికి అందిన సమాచారం ప్రకారం మృతులను ఇంకా గుర్తించలేదు. మరి కొన్ని మృతదేహాలు బయటపడవచ్చు. గాయపడినవారిలో 10 మంది ప్రమాదకరస్థితిలో ఉన్నారు.

నేడు ఉదయం 8గంటలప్పుడు, ట్రెయిన్ అలాహాబాద్ సమీపంలోని మనోహర్‌గంజ్ స్టేషన్‌కు సమీపిస్తుండగా ఇంజిన్ నుండి రెండవదిగాఉన్న రెండవతరగతి బోగీ నిప్పు అంటుకొన్నది. ప్రయాణీకులలో ఒకరు ఉపాకాలు బంగీలను ఆ బోగీలో పెట్టాడు. మరో ప్రయాణీకుడు కాలుతున్న సిగరెట్‌ను నిదరపోయినట్టు ఆ ఉపాకాయలపై పడ పేలుడు సంభవించినదని ఆ బోగీలోని మరొక పేర్కొన్నారని ఉత్తర రైల్వే అధికార ప్రతినిధి తెలిపారు

పేలుడు సంభవించిన వెంటనే గాభరాగా కొందరు ప్రయాణీకులు ట్రెయిన్‌లో నుండి క్రిందకు దుమికారు. గాయపడినవారిని అల్లాబాద్ రైల్వే ఆసుపత్రిలో చేర్చారు

ప్రమాదం సంభవించిన కొంతసేపటలోపే భర్వాడిలోని ఆసుపత్రి నుండిఅంబులెన్సులూ అక్కడికి చేరుకొన్నవి.

అల్లాబాద్‌నుండి రైల్వేమెడికల్ బృందానికి ఉన్నతాధికారులు, డాక్టర్లు ప్రమాదస్థలానికి హుటాహుటిన వెళ్ళారు. స్థానిక సివిల్ పోలీసు అధికారులు కూడా వెంటనే అక్కడికి వెళ్ళారు

రైల్వేలాం ఉపమంత్రి శ్రీ జుటా సింగ్, రైల్వేబోర్డు సభ్యుడు శ్రీ వి. ఎస్. కాల్ స్పెషల్ ట్రెయిన్‌లో రిలీఫుండి ప్రమాద స్థలానికి బయలుదేరారు మరి కొందరు అధికారులు ప్రత్యేక విమానంలో వెళ్ళారు

లక్నోలోని రైల్వే భద్రతాదికారి శ్రీ హెచ్ ఎస్. కామత్ తన ప్రమాదం, నవంబర్ తొలుండి దర్యాప్తు జరుపుతారని ఉత్తర రైల్వే ప్రకటించింది.

రాష్ట్రపతి సంతాపం

ఈ ప్రమాదంపట్ల రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ తమ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు.

ఈ ప్రమాదంలో గాయపడినవారికి, మృతుల కుటుంబాలకు సహాయం చేయడానికి సర్వవిధాలా కృషి జరుగుతున్నదనే నా నమ్మకాన్ని వ్యక్తపరుస్తున్నట్టు రైల్వేమంత్రికి పంపిన సందేశంలో రాష్ట్రపతి పేర్కొన్నారు మృతుల కుటుంబాలకు తన సానుభూతి తెలియజేయవలసిందిగా ఆయన కోరారు

మృతుల కుటుంబాలకు, గాయపడినవారికి తమ సానుభూతి తెలుపుతూ రైల్వే మంత్రి సందేశం పంపారు. నష్టపడిన కుటుంబాలకు తక్షణంలోపే నష్టపరిహారం అందేలా చూస్తామని ఆయన అదేశాలు జారీచేశారు.

నేడే ప్రధాని ఇందిర, సిరిమావో చర్చలు

అణ్వస్త్ర రహిత మండలం ప్రతిపాదన ప్రాముఖ్యం వహించే సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 31 (పి టి ఐ) దక్షిణాసియాను అణ్వస్త్ర రహితమండలంగా రేయాలనే పాకిస్తాన్ ప్రతిపాదన భారత ప్రధాని ఇందిరాగాంధీ శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారునాయకే నేడక్కడ గంజుసేపు జరిపనున్న చర్చలలో ప్రత్యేకతను పట్టే అవకాశం ఉన్నది.

కెనాలాన్‌నుండి సందేశానికి తిరిగి వెళుతూ శ్రీమతి సిరిమావో నేడక్కడికి వచ్చారు

శ్రీనగర్‌నుండి నేడు ఉదయమే తిరిగి వచ్చిన ప్రధాని ఇందిరాగాంధీ విమానాశ్రయానికి వచ్చి శ్రీమతి సిరిమావోకు స్వాగతం చెప్పారు

శ్రీలంకలోని భారతజాతీయుల సమస్యపై గత జనవరిలో శ్రీమతి సిరిమావో ఢిల్లీకి వచ్చినప్పుడు కుదుర్చుకొన్న ఒప్పందం అమలును వారుకలుసు సిహ సమీక్షకం చేస్తారు

గత నెలలో శ్రీమతి సిరిమావో పాకిస్తాన్ సందర్శించిన సందర్భంలో దక్షిణాసియాను అణ్వస్త్రరహిత మండలం రేయాలనే తన ప్రతిపాదనను ప్రధాని భుట్టో ఆమెకు వివరించారు

అసందర్భంలో వెలువడిన సంయుక్త ప్రకటనలో భుట్టో ప్రతిపాదన గురించి శ్రీమతి సిరిమావో అభిప్రాయాలు కాని, వ్యాఖ్యలుకాని లేవు

ప్రతిపాదనపై దక్షిణాసియా దేశాలు తర్కించి అణ్వస్త్ర రహితమండలానికి నిర్మాణక విషయంలో ఏకాభిప్రాయానికి వచ్చినట్లయితే ఐక్యరాజ్యసమితిలో ప్రస్తావించి ఆ భావనకు ఉనికి కల్పించేందుకు దక్షిణాసియా మండల ప్రతిపాదనకు, ఏదో ఒక్కదేశం తన ఇష్టానుసారం నిర్వచనం చెప్పగూడదని భారతదేశం స్పష్టంగా పేర్కొన్నది

శ్రీలంకలోని భారత జాతీయుల తరలింపుకు సంబంధించి ఇరువురు ప్రధానులు పరస్పరం ఒప్పందం సాధించగా అమలు జరుగుతున్నది రేపు ప్రధాని ఇందిరాగాంధీ శ్రీమతి సిరిమావో గౌరవార్థం విందు సమయంలో వారి విషయం చర్చిస్తారు.

ఉభయదేశాల మధ్య ఆర్థిక సహకారం గురించి సంయుక్త పంథం పరిశీలిస్తుంది. ఈసంథ సమావేశం డిసెంబర్‌లో జరుగుతుంది

శ్రీమతి సిరిమావో వెంట అమెరికా తుడు అజ్ఞాత బండారునాయకే రక్షణ, విదేశాంగ వ్యవహారాలకు కార్యదర్శి తదితర అధికారులు వచ్చారు

రేపు మధ్యాహ్నం ఆమె ఇక్కడినుండి కొలంబో వెళతారు.

ఇప్పటి తమిళయువజన పెడరేషన్‌కు చెందిన సుమారు అరడజన్‌మంది నల్ల జండాలు ప్రదర్శన జరిపారు

సమ్మెలు, లాకౌట్లకు స్వస్తి చెప్పాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబర్ 31

సమ్మెలు లాకౌట్లకు స్వస్తి చెప్పవలసినదనీ జాతి శ్రేయస్సుకోసం అభివృద్ధి చేయవలసినదనీ కార్మికులకు, యాజమాన్యాలకు ముఖ్యమంత్రి శ్రీ నెంగళరావు విన్న విజ్ఞప్తి చేశారు

రామగుండంలో భారత ఫెర్టిలైజర్ కార్పొరేషన్ సిబ్బంది సమ్మె కార్యాలయానికి నిన్న ప్రారంభోత్సవం జరిపిన తరువాత ముఖ్యమంత్రి పై విధంగా అన్నారు

వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జె కొట్టారావు కూడా ఈ సభకు హాజరైనారు యూనియన్ అధ్యక్షుడు శ్రీ కె. ఎస్ ఖాన్ స్వాగతం చెప్పారు

జయప్రకాశ్‌తో చర్చలకు కేంద్ర నాయకుల యోచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 31 (పి టి ఐ)

జయ ప్రకాశ్‌తో ఏ విధంగా చర్చలు జరపాలనే విషయంపై ఇంకా నిర్ణయానికి రాకపోవడం కనిపిస్తున్నప్పటికీ, బీహార్ సమస్య పరిష్కారానికి ఆయనతో ముఖాముఖి చర్చలు జరపడం మంచిదని కేంద్రనాయకులు భావిస్తున్నట్టు తెలుస్తున్నది.

ఇందిరా-జయ ప్రకాశ్ చర్చలు ప్రతిపాదనను శ్రీ జగజీవన్‌రామ్ ఈ నెలలోనే కడపటి రోజు తిరిగి వచ్చిన తరువాత కొందరు సీనియర్ కేంద్ర నాయకులు కలిసి మాట్లాడినట్టు తెలుస్తున్నది

ఉభయులమధ్య నిమాపేశం ఏర్పాటుకు జరిగిన యత్నాలు లోగడ ఫలించలేదు.

శ్రీ జయ ప్రకాశ్‌తో మాటాడ వలసిన దిగా తన మిత్రులూ, రాజ్యసభలో ఇండిపెండెంట్ సభ్యులూ అయిన శ్రీ పాపిరెడ్డి కేం దమోదరమ్-త్రి బ్రహ్మానందరెడ్డి గత వారం కోరారని శ్రీ పాపిరెడ్డి పాట్నా వెళ్ళే జయ ప్రకాశ్‌కు వ్యవధి లేకపోయిందనీ, వివరాలు ఈనెల 24వ తేదీన పాట్నా నుండి ఢిల్లీ వస్తూ వారిద్దరూ విమానంలో కలుసి మాటాడారనీ తెలిపినట్టు విమానంలో శ్రీజయప్రకాశ్‌తరువాతనీటు శ్రీపాపిరెడ్డికి ఇచ్చేటు ఢిల్లీ జోక్యంచేసుకున్నదని కూడా తెలిపింది

చర్చలకు సంబంధించి ముందు ఎవరు చొరవ తీసుకోవాలనేదే ప్రతిబంధకంగా ఉన్నట్టు కనిపిస్తున్నది

దేశవ్యాప్త ఉద్యమానికై త్వరలో మహాసభ

కమ్యూనిస్టేతర ప్రతిపక్ష పార్టీలు హాజరవుతాయని జయప్రకాశ్ ప్రకటన

న్యూఢిల్లీ అక్టోబర్ 31 (పి టి ఐ)

పలులో పెల్లుబుకుతున్న ఉత్సాహాన్ని "దేశవ్యాప్త ప్రజాఉద్యమం"లోకి మళ్ళించేందుకు విలుగా ఒకటి లేక రెండు వారాలో జయ ప్రకాశ్ ఇక్కడ ఏర్పాటు చేయనున్న అఖిల ప్రతిపక్ష మహాసభ ఒక వ్యూహాన్ని రూపొందిస్తుంది

ప్రతిపక్ష పార్టీలలో మితవాద కమ్యూనిస్టుపార్టీ ఒకటి మాత్రం పాలొగొనదు విద్యార్థి, యువజన సంస్థలు పతిపాదులు కూడా ఆపథలో పాల్గొంటారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలోకల యూనివర్సిటీ విద్యార్థులను, యువజనసంస్థలను ఆహ్వానిస్తామని జయ ప్రకాశ్ చెప్పారు ప్రెసిడెన్ట్ ఏర్పాటు చేసిన విందు సందర్భంలోనూ మరి కొందరు సమావేశాలలోనూ నేడుఆయన విలేకరులతో మాటాడారు

త్వరలో దేశవ్యాప్తంగా సంపూర్ణ విప్లవం రావాలన్నదనీ యువశక్తి అగ్రశ్రేణిలో నిలబడవలసినదనీ తనవిశ్వాసమని ఆయన చెప్పారు.

నిర్బంధానికి గురికాకుండా స్వేచ్ఛగా ఉంటే, పార్లమెంటు వచ్చే సమావేశాలు మొదలయేలోగా ఆ మహాసభకు హాజరయ్యే నిమిత్తం మళ్ళీ ఢిల్లీ రాగలనని శ్రీ జయ ప్రకాశ్ చెప్పారు

సంపూర్ణ విప్లవ ఆశయం కాంగ్రెస్ స్థానే మరోపార్టీకి అధికారంలోకి దింపడం ఉండరాదనీ, సాంఘికార్థిక, రాజకీయ, సాంస్కృతిక జీవనంలో మౌలికమైనమార్పు పొందే దానిలక్ష్యంగా ఉండాలనీ ఆయన చెప్పారు

పల్లెసీమలలోనూ, అంతకు పెద్దస్థాయిలోనూ పోటీ ప్రభుత్వం ఏర్పాటు తుదలో సాధ్యమనీ అదు జాలిండకలేదని ఆయన అన్నారు

దేశీయ వైద్య విధానాల అభివృద్ధికి 27 కోట్లు

కేంద్ర ఆరోగ్య మంత్రి కరణ్‌సింగ్ ప్రకటన

కోయంబతూరు, అక్టోబర్ 31 (పి. టి. ఐ.)

యోగ విధానాలకు, దేశీయ వైద్య విధానాల అభివృద్ధికి జాతీయస్థాయి వ్యవస్థలు ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర ఆరోగ్య కుటుంబనియంత్రణ శాఖ మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ విన్న ఇక్కడ చెప్పారు

ఇక్కడ 26లక్షల వ్యయంతో నిర్మించిన ఆయుర్వేదిక్ నర్సింగ్ హోమ్, పరిశోధన కేంద్రం ప్రారంభానికి సంతోషిస్తూ పని చేసిన డాక్టర్ కరణ్‌సింగ్ పై విధంగా చెప్పారు

ఖరీదు పథకాలలో దేశీయ వైద్య విధానాల అభివృద్ధికి 27 కోట్లు కేటాయించినట్టు ఆయన చెప్పారు.

పార్లమెంటును ఘెరావ్ చేయాలని ప్రజలకు జయప్రకాశ్ సలహా

న్యూఢిల్లీ, అక్టోబర్ 31 (పి టి ఐ)

ఎన్నికల చానాలలో ఎంతో అవసరమైన మార్పులు తీసుకువచ్చేటట్లు ప్రజల ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని పార్టీతరహా నాయకుడు శ్రీ జయ ప్రకాశ్ నారాయణ్ నేడు ఇక్కడ అన్నారు.

పార్టీరహిత ప్రజాస్వామ్యం కోసం ప్రజలు ప్రభుత్వాన్ని మెరుగు చేయాలని శ్రీ జయ ప్రకాశ్ నారాయణ్ సూచించారు.

ప్రజల తప్పులేదనీ, ప్రస్తుత ఎన్నికల వ్యవస్థలో లోపం వల్ల వారు తమకు కోరుకొన్న ప్రతినిధులను ఎన్నుకొనలేక పోతున్నారని శ్రీ నారాయణ్ అన్నారు

సభకు శ్రీమతి విజయలక్ష్మి పండిత అధ్యక్షత వహించారు

సర్దార్ పటేల్ సమర్థవంతమైన నాయకత్వం వహించారని శ్రీ జయప్రకాశ్ కొనియాడారు.

"దేశ స్వాతంత్ర్యానికి భంగం కలగకుండా చూడడం అవసరం"

పటేల్ శతజయంతి ఉత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ ప్రధాని ఉద్బోధ

న్యూఢిల్లీ, అక్టోబర్ 31 (పి టి ఐ)

దేశంలో రాజకీయ రంగంలోని కొందరు నిర్మాణాత్మక పాత్రధారులు దేశ పౌరులందరి కర్తవ్యమేనీ అయిన దేశ స్వాతంత్ర్యానికి భంగంకలగకుండా చూడడం అవసరమని సర్దార్ పటేల్ అన్నారు

ఎర్రకోటలో సర్దార్ పటేల్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా అధ్యక్షత వహించిన ప్రధాని శ్రీమతి గాంధీ తమ అధ్యక్షోపన్యాసంలో పటేల్ పరిస్థితులలో పౌరులందరూ ధృఢ సంకల్పులై దేశ సమైక్యతను కృషిచేయాలని సర్దార్ పటేల్ స్వప్నం ఉ భారతదేశ ఐక్యతను పురాతనులు పెంపిన వ్యక్తులని అన్నారు

సర్దార్ పటేల్‌తో తమ కుటుంబానికి గల పరిచయాన్ని గురించి వివరిస్తూ శ్రీమతి గాంధీ తమ తండ్రి నెహ్రూ సర్దార్ పటేల్‌ల మధ్య అభిప్రాయభేదాలు వచ్చినా అవి కేవలం అలోచనా ధోరణులు భిన్నాభిప్రాయాలు మాత్రమే అని ప్రధాని అన్నారు

సర్దార్ పటేల్ రైతులు, కార్మికుల పక్షపాతి. మానికి కృషి చేసేవారని, ఈనాడు ఆయన శతజయంతి సందర్భంలో గ్రామాలలో రైతులకు ఇతోధికంగా సహాయం చేయడానికి ప్రతిజ్ఞ అగిన కార్యక్రమాలు తీసుకుంటున్నట్టు తాను అమె అన్నారు.

శ్రీయుతులు జె వి. కృపలాని, ఇతరులు అధ్యక్షులు శ్రీ ఆర్ వి. కంసాలాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మొరార్జీదేశాయి లోక్‌సభాధ్యక్షులు శ్రీ శిఖరవేలు కూడా ఈ సందర్భంలో పసంగించారు

రాష్ట్రపతి జోహార్లు

అహమ్మదాబాద్, సర్దార్ వల్లభాయ్ పటేల్ శతజయంత్యుత్సవాలను రాష్ట్రపతి వి వి గిరి అలీఖాన్ అహ్మద్ నేడు ప్రారంభించారు.

ఈ సందర్భంలో సర్దార్ పటేల్‌కు ఘనంగా శ్రీ ఫక్రుద్దీన్ నివాళి భారత విద్యాజీవికి దేశ సమైక్యతకు కృషి చేసిన గొప్పయోగి పురుషుడని దేశంలో విచ్ఛిన్నశక్తి పేదరికం అసమానతలను తొలగించి సమానాభివృద్ధికి కృషి చేసిన మహనీయ మహా నాయకులు నెహ్రూ, గాంధీ, పటేల్‌లను ఎప్పుడూ మరువ జాలమని అన్నారు

పాకిస్థాన్‌లోనే ఐదవ పెద్ద నగరమైన కరాచీలో పుట్టి పెరిగిన యువకుడు వారి అని శ్రీ పక్రుద్దీన్ అన్నారు

సర్దార్ పటేల్ జీవిత సిద్ధాంతాలను వేద భారత పౌరులు అనుసరించి ఆయనకు శ్రద్ధాంజలి ఘటించాలని శ్రీ అహ్మద్ అన్నారు.

పాలస్తీనాను ఇజ్రాయెల్ గుర్తించక తప్పదని అన్వర్ సాదత్ ప్రకటన

కైరో, అక్టోబర్ 31 (పి ఎస్ ఏ)

అమెరికా విదేశాంగమంత్రి హెన్రీ కిసింజర్ ఇటీవల మధ్య పాశ్చ్య దేశాలు పర్యటించినప్పుడు సినాయ్ ద్వీపకల్పం నుండి ఇజ్రాయెల్ ఉపసంహరణ గురించి కొత్త ప్రతిపాదనను చేశారని ఈజిప్టు అధ్యక్షులు అన్వర్ సాదత్ నేడు తెలిపారు.

మొదటిలో జరిపిన కంటోన్మెంట్ సమావేశంలో అన్వర్ సాదత్ ప్రస్తుత పరిస్థితిని గురించి చర్చించారు. ప్రధానమంత్రి అన్ని రంగాలనుండి ఉపసంహరించుకోవాలని కోరారు.

జోర్డాన్ పశ్చిమ గట్టుప్రాంతం నుండి తమవారిని ఉపసంహరించు కొనడానికి ఇజ్రాయెల్ నిరాకరించిన విషయం ఒకసారి కరి ప్రస్తావించగా అన్వర్ కంటోన్మెంట్‌లో పాలస్తీనా కొత్తరాజ్యం ఆవిర్భవించవలసి జోర్డాన్ నది పశ్చిమగట్టు ప్రాంతంపై పాలస్తీనా విముక్తిపొందిన ప్రభుత్వ కొనుగోలును గుర్తించవలసిన ఈజిప్టు అధ్యక్షులు పొదన తెలిపారు.

ఇజ్రాయెల్ అరబ్‌రాజ్యాల విధానాలను పిర్తయించలేదని జాసనాన్ని అది అంగీకరించకపోవడమనేదే ప్రధాన పాత్రయత్నానికి ఈజిప్టు సిరియా పాలస్తీనా జోర్డాన్ లేదా అనే ఐదు అరబ్‌దేశాలన్నవాటి అది గ్రహించాలని సాదత్ అన్నారు.

యు.పి. మంత్రిజైస్వాల్ రాజీనామా ఆమోదం

లక్నో, అక్టోబర్ 31 (పి టి ఐ)

నిన్న తూకమలాపై కేసు పుస్తకపు రికార్డుపట్ల నిరసనగా ఆరోగ్యమంత్రి పదవి గామ్ జైస్వాల్ సమర్పించిన రాజీనామాను ఉత్తర ప్రదేశ్ గవర్నర్ డాక్టర్ బెజ్వాన్ రెడ్డి నేడు ఆమోదించారు.

మహామాయ ప్రసాద్ సిన్హా అరెస్టు

రాంచీ, అక్టోబర్ 31 (పి టి ఐ)

బీహార్ మాజీముఖ్యమంత్రి మహామాయ ప్రసాద్ సిన్హాను అంతరంగిక భద్రతాచట్టం కింద నేడు అరెస్టు చేశారు.

జయ ప్రకాశ్ విజ్ఞప్తిపై కాంగ్రెసేతర, అసెంబ్లీ సభ్యత్వానికి కూడా ఆయన రాజీనామా చేశారు

నవనిర్మాణసమితి నాయకుడు విద్యార్థి నేత తిహారీని కూడా పాట్నాలో నేడు అరెస్టు చేశారు

నానాజీ దేశ్‌ముఖ్ బహిష్కరణ

పాట్నా అక్టోబర్ 31 (పి టి ఐ)

జనసంఘం కార్యదర్శి శ్రీ నానాజీదేశ్‌ముఖ్‌ను బీహార్ నుండి బహిష్కరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నేడు ఉత్తర్వులు జారీ చేసింది.

శ్రీ దేశ్‌ముఖ్ ఈనెల 27వ తేదీనుండి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో పర్యటిస్తున్నాడు.

పశోరములో శ్రీదేశ్‌ముఖ్‌తోసహా ఉత్తర్వులు అందిన పోలీసుశాఖలలో ఆయన పను జరగకుండా నిలిపివేసి పదలి పెట్టినట్టు జనసంఘం రాష్ట్రకార్యాలయం తెలియజేసింది

పాట్నా జిల్లా అంతటా అమలులోనున్న నిషేధాజ్ఞలను ఎవ్వరూ ధిక్కరించకూడదని జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ ఎస్. కె దూబే నేడు పత్రికా ప్రతినిధులందరిలోనూ ప్రచురించిన ప్రకటనలో హెచ్చరించారు.

"దేశసమైక్యత పరిరక్షణే పటేల్‌కు తగిన శ్రద్ధాంజలి"

నగర సభలో ప్రసంగిస్తూ ముఖ్య మంత్రి అభిభాషణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 31

రాష్ట్రీయ ఏకతలో సర్దార్ వల్లభాయ్ పటేల్ మహోన్నతుడని ముఖ్యమంత్రి నెంగళరావు నేడు నిలుకొనియాడారు.

అల్పమైన లోటుపాటు నివారణకు తగవులాడుకుంటున్న నేడు పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని, సమైక్య భారతావనికి దూర దృష్టి కలవారేనని పటేల్ జాతీయతకు కృషిని పరిశీలిస్తే పటేల్ గొప్పతనం మీదట స్పష్టమవుతుందని భారతదేశ సమైక్యతను పరిరక్షించి, మరింత సుదృఢతను కలుగజేసినందుకు ఆయనకు జోహారు అర్పించడానికి ప్రయత్నించినట్లుగలదని ముఖ్యమంత్రి అన్నారు.

పటేల్ స్మారక సమితి అధ్యక్షుడు శ్రీ టి అంజయ్య నేడు ఇక్కడ తిలక్ రోడ్‌లో ఏర్పాటైన పటేల్ శతజయంత్యుత్సవ సభలో పసంగిస్తూ ఆయన పెనిదంగా అన్నారు

ఒక్కరకపు లోటు పిందకుండా అన్ని సంస్థానాలనూ విలీనంచేసి సమైక్య భారతాన్ని ఆయన నిర్మించగలిగారు అని పొయబేదాలు ఉన్నప్పటికి జవహర్‌లాల్ పటేల్ ఉభయులూ కలసికట్టుగా పని చేసారనీ సమైక్యభారతాన్ని ఆయన ఎలా నిర్మించారనీ పూర్వి హైదరాబాద్ పలులు విస్మరించకూడదని ముఖ్యమంత్రి అన్నారు

పీ సి సి అధ్యక్షుడు వీ వెంకటనారాయణ కేనమ్యూ మంత్రి పసారెడ్డి, కార్మిక మంత్రి అంజయ్య, సమితి అధ్యక్షుడు కె పీతయ్యగుప్తా, కూడా పసంగించారు

కొల్లేరు అభివృద్ధికి బహుళార్థ సాధకపథకం

(ఆంధ్రభూమి ప్రతినిధి

హైదరాబాద్ అక్టోబర్ 31)

కొల్లేరు పాంతం పరంతో ముడిపడి వ్యవసాయ రాష్ట్ర పభుత్వం పరిశీలిస్తున్నట్టు రాష్ట్ర పభుత్వం పరిశీలిస్తున్నట్టు రూపొందించిన

ఈ విషయాన్ని నిల్లడినూ మధ్యతరగతి, బాగేవన్ పనరుల మంత్రి బాపిరెడ్డి కృష్ణ మూర్తి రాయుడు నేడు ఈ పథకంలో విద్యాభివృద్ధి యూ జాతీయోద్యమం అభివృద్ధి, మత్స్యపరిశ్రమాభివృద్ధి అదితరి మెనవన్నీ ఉంటాయని అన్నారు నవంబర్ 26వ తేదీన ముఖ్యమంత్రి ఆ పాంతాన్ని కంద దర్శిస్తారు

ఢిల్లీకి ప్రధాని తిరిగిరాక

న్యూఢిల్లీ అక్టోబర్ 31 (పి టి ఐ)

శ్రీనగర్ ఇరత్ పాలలో రెండు రోజుల పర్యటించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడక్కడికి తిరిగివచ్చారు

ఏజంటు నియామకం

ది. 1-11-1974వ తేదీ నుండి రామగుండం (కరీంనగర్ జిల్లా) లో

శ్రీ మహమ్మద్ అజీముద్దీన్

గారిని మా ప్రచురణలు, ఆంగ్ల దిన పత్రిక "దక్కన్ హెరాల్డ్", తెలుగు దిన పత్రిక "ఆంధ్రభూమి" తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు ఏజంటుగా నియమించడమైనది.

సర్క్యులేషన్ మేనేజర్

పంచాంగం

శుక్రవారం-నవంబరు 1

శ్వేతశ్రీ దాందమాన అనందవాసు కేంవత్సరి ఆశ్వయుజ కృష్ణ పాడ్యమి ఉదయం గం. 6-28 నిలల వరకు తదుపరి విదియ రాత్రి (తెల్లవారుజామున) గం 6.32 నిలల వరకు తర్వాత తదియ తదుపరి ఉదయం గం 6.18 నిలలవరకు తర్వాత కృత్తిక వర్జ్యం పొయంతం గం 6-12 నిలల నుండి గం. 7.48 నిలల వరకు.

దినమంతయు సర్వసాధారణముగా శుభము.

ఉదయము కొనవ్యాపారముల ప్రారంభమునకూ, ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, శుభము.

మధ్యాహ్న పాయం సమయములు వ్యాపారపు ఒప్పందములకూ, గృహములు భూములు కొనుగోలు చేయుటకూ, ప్రయాణములకూ, బహిరంగస్థలకూ శుభము

వ్యాపార రంగము:- నెంతి బంగారములు పోతులు, షేర్ ధగ పెచ్చును. మూలెలు, మూనె గింజలు, పత్తి, జనపనార యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

శుక్రవారం, నవంబర్ 1

మూన్నాళ్లముచ్చటేనా?

ఫెళఫెళార్భటులతో ప్రారంభమైన "స్మగ్లర్ల దిగ్బంధం" ఉద్యమం ఒక్కసారిగా చప్పగా చల్లారిపోయినట్టు కనిపిస్తున్నది. ప్రస్తుతం ఉండి ఉండిగి ఒకటిన్న పార్త మినహా దాని గురించి ఎటువంటివైనమూ తెలియడం లేదు:- స్పెషలిస్టులతో ఉప్పెన వలె లేచిన ఉద్యమం మూడు నాలుగు వారాలపాటు ఉధృతంగా కొనసాగినట్లు దేశానికి స్ఫురింపజేసింది:- ఎక్కడపడితే అక్కడ దాడులు జరిగాయి:- ఎక్కడ వెతికితే అక్కడ బిలబిలమంటూ స్మగ్లర్లు పైకిపచ్చారు:- వార్తా పత్రికల నిండా అవే వార్తలు:- పాఠకులను ఇంచుమించుఉక్కిరి బిక్కిరిచేసాయి:- తక్కిన పరిణామాలన్నీ వెనక్కుపోయాయి:- ఓహో, స్మగ్లర్లగురించి రసవంతమైన కథలు, గాథలు ప్రచురితమైనాయి:- వాళ్ల అపారసంపద గురించీ దేవేంద్ర వైభవతుల్య జీవితం గురించీ సంభ్రమంలో వాళ్ల పరువు ప్రతిష్ఠలగురించీ వ్యాఖ్యానాలు పసందుగా వర్ణించారు:- ఇన్నాళ్లకు ప్రభుత్వం కదిలిందని, అందరూసంతోషించారు:- జగన్నాథ రథం ఇంక ఆగదన్నుకొన్నారు:- ప్రభుత్వం వజ్ర సంకల్పంతో స్మగ్లర్లను తుడిచి వేస్తుంది:-తదనంతరం తక్కిన సంఘశత్రువుల్ని అణచివేస్తుంది. సరకు దొంగ నిల్వలు చేసే పెద్దల్ని బ్లాక్ మార్కెట్ మాన్యుల్ని వెతికిపట్టుకుంటుంది. దేశాన్ని అవహించిన అవినీతి మందుతెరలు పటాపంచలవుతాయని ప్రజలు సంబరపడ్డారు:- అందరూ పాలకుల్ని వేనోళ్ళ కొనియాడారు:- విదేశ వస్తు వ్యామోహం బాలా చెడ్డదని మాన్యులు ఎలుగెత్తి మోషించారు:- కొంత మంది దేశభక్తులకు హఠాత్తుగా గాంధీజీ సైతం జ్ఞాపకానికి వచ్చారు:- అలనాడు మహాత్ముడు ప్రబోధించిన స్వదేశీ ఉద్యమాన్ని తలచుకొని కొందరు మురిసిపోయారు:- అప్పటి ఆర్థికశాఖా స్టేట్ మంత్రి శ్రీ కె ఆర్. గణేశ్ గారు "స్మగ్లర్లారా కబడ్దార్!" అని హెచ్చరించారు:- స్మగ్లింగ్ వ్యాపారాన్ని కూకటివేళ్లతో పీకివేస్తామన్నారు.

అకస్మాత్తుగా లేచిన కెరటం అంత అకస్మాత్తుగానూ అదృశ్యమైంది:- ప్రస్తుతం ఆ కార్యక్రమం ఏ మటుకో ఎవరికి తెలియదు:- గణేశ్‌గారిని వేరొక శాఖకుమార్చివేసారు:- ఇంతటితో ఒక అధ్యాయం ముగిసింది. రెండవ అధ్యాయం చూడబోతే, "ఇంతే సంగతులు, చిత్తగించవలెను" అన్నట్టుగా ఉంది:- పత్రికలకుకూడా స్మగ్లింగ్ గురించిన ఆసక్తి సన్నగిలింది. ఉద్యమం భీకరంగా వ్యాపించిన సమయంలో చిన్నా పెద్దా అందరూ కష్టపడి ఐదారు సుమారు వందమంది స్మగ్లర్లను అధికారులు నిర్బంధంలోకి తీసుకొన్నారు:- అక్కడక్కడ జైళ్లలో వారికి వసతి ఏర్పాటు చేసారు:- చెరసాలలో మరానా స్మగ్లర్లకు షోడశోపచారాలు లభిస్తున్నాయని అప్పట్లో పత్రికలే ప్రకటించాయి:-అవును మరి:-వాళ్లు సౌదారకంనేరస్థులు కాదు:- వాళ్ల లో కొందరికి స్మగ్లింగ్ వ్యాపారంవల్ల నెలకు 3 కోట్ల రూపాయల ఆదాయం వస్తుందటః- అలాంటి గొప్ప వారికి రాజోచిత మర్యాదలు చేయాలిగదా! వాళ్ళను పోలీసు లాకప్‌లోకి తీసుకువెళ్ళి ప్రశ్నలు వేసిన సంఘటన ఒక్కటికూడా లేదు:- ప్రస్తుతం దర్యాప్తు ఏ స్థితిలోఉందో వాళ్ళనుఎన్నటికైనా— న్యాయస్థానంలో విచారణకు పెడతారో లేదో తెలియదు:- ఇంతవరకు జరిగిన "స్మగ్లింగ దిగ్బంధం" కార్యక్రమాన్ని ఆసాంతం క్రోడీకరిస్తూ పూర్వాపరాలు తెలియజేస్తూ, సమీక్ష ప్రకటించాలనే సంకల్పం ఒక్క పత్రికకు కూడా రాలేదు:- సమస్తమూ గుంభనంగా ఉంది.

ఈ లోగా కొత్త పరిణామం వచ్చింది:- అంతరంగిక భద్రతా చట్టం క్రింద నిర్బంధితుడైన ఒక స్మగ్లరు పెట్టుకున్న రిట్ దరఖాస్తును గుజరాత్ హైకోర్టు ఆమోదిస్తూ అతడి నిర్బంధం తొల్లనేరదని తీర్పు చెప్పింది:- గతంలోచేసిన స్మగ్లింగ్ నేరాలకు అంతరంగిక భద్రతాచట్టం వర్తించనేరదనీ, ముందు ముందు చేయబోయే నేరాలకు మాత్రమే వర్తిస్తుందనీ నిర్ధారించింది:- దీంతో వ్యవహారం కొత్తమలుపు తిరిగింది:- ముందు ఎవరు స్మగ్లింగ చేయబోతారో అధికారులకు ఇప్పుడే ఎలా తెలుస్తుంది:- తీర్పువల్ల కొత్త సమస్యలు వస్తాయి:- స్మగ్లర్ల నిర్బంధ ప్రయత్నాలుముందుకు సాగడానికి వీలులేని పరిస్థితి ఏర్పడుతుంది.

దళారుల తరఫున స్మగ్లింగ్ వ్యాపారం నిరాఘాటంగా సాగుతున్నా దాన్ని అరికట్టడానికి సరైన చట్టాలులేవని ఇంత కాలంగా ప్రభుత్వం సాకులు చెపుతూవచ్చింది:- ఆ దొక ఆశ్చర్యం:- నిజానికి కేంద్రానికి అంతులేనన్ని అధికారాలు ఉన్నాయి:- బ్రిటిష్‌వారి కాలం నాటి ప్రత్యేక చట్టాలన్నీదాదాపు మన ప్రభుత్వంకూడా కిషాస్మృతిలో చేర్చింది:- అంతరంగిక భద్రతాచట్టంక్రింద పారిశ్రామిక కార్మికులన్నూ మధ్యతరగతి ప్రభుత్వ ఉద్యోగులనూ రైల్వే సిబ్బందినీ ఆ ఖరికి ఆసుపత్రి నర్సులనూకూడా నిర్బంధంలోకి తీసుకొన్నారు:- ఆర్థిక పరమైన నేరాలకుగాను ప్రత్యేక చట్టాలు అవసరమని లా కమిషన్ వారు 1972 లోనే ఒక నివేదిక సమర్పించారు:- కేంద్ర ప్రభుత్వానికి1974 సెప్టెంబర్ వరకు కదలిక రాలేదు:- మొన్న సవరించిన అంతరంగిక భద్రతాచట్టంకూడా స్మగ్లర్ల నిర్బంధానికి మాత్రమే అనుమతినిస్తుంది:- వాళ్ళను కోర్టులో హాజరుపరచి విచారణ జరపడానికి ఏమిచేయాలో, ఏ చట్టాలను అనుసరించాలో ఇంత వరకు ఇదమిత్థంగా తేలలేదు:- నక్సలైట్లవంటి రాజకీయ ఆందోళన కారుల్ని నిర్బంధించడానికి అంతరంగిక భద్రతాచట్టం ఉపయోగిస్తుందిగాని స్మగ్లర్ల విషయంలో అంతఉపయోగకరంగా లేనట్టేకదా:- ఆర్థిక రంగంలో సమస్త రకాల అక్రమాలూచేసి జాతీయ ఆర్థిక వ్యవస్థను చెదపురుగులవలె దొలిచివేస్తున్న ఘరానా ప్రజాశత్రువులు స్వైర విహారం చేయగలుగుతున్నారు:- దేశ సంపదను అక్రమంగా దోచుకొంటూ కోట్లాది ప్రజలను కటిక దరిద్రంలో పడవేస్తున్నారు:- చూడగా చూడగా స్మగ్లర్ల దిగ్బంధం అనేది మూన్నాళ్ల ముచ్చటే అనిపిస్తున్నది.

పొదుపు ఉద్యమంద్వారా ప్రణాళికకు ఇతోధికంగా వనరుల సేకరణ

ఆర్థికమంత్రి రంగారెడ్డి సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 31

రాష్ట్ర పరిధిలో బడ్జెట్‌లో వనరులలోటు భర్తీచేయడానికి పొదుపు ఉద్యమం ద్వారా నిధులు సమకూర్చుకోవడానికిగాను విశేషంగా కృషిచేయాలని ఆర్థికమంత్రి శ్రీ పి రంగారెడ్డి నేడిక్కడ అన్నారు

ప్రణాళిక మొదటిసంవత్సరం బడ్జెట్‌లో 40 కోట్లు లోటు ఉన్నదని దీనిలో కొంత పన్నుల ద్వారా 18 కోట్లు భర్తీచేయగా ఇంకా 22 కోట్లు లోటుఉన్నదని శ్రీ రంగారెడ్డి అన్నారు జూబిలీహాలులో నేడు పొదుపు దినోత్సవాలకు ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్రంలో పొదుపు ఉద్యమం దారా సేకరించే మొత్తంలో 66 శాతం బడ్జెట్ లోటు భర్తీకి ఇవ్వడానికి కేంద్రంఅంగీకరించినదని శ్రీ రంగారెడ్డి చెప్పారు. రాష్ట్రంలోపొదుపు ఉద్యమంద్వారా ఎక్కువ నిధులు సేకరించడానికి కృషిచేయాలని మంత్రి అధికారులను అనధికారులను కోరారు.

జిల్లా కలెక్టర్ శ్రీ సుశీల్‌కుమార్ జాయ పొదుపు ఉపద్యమంపంస ప్రాంతీయ డైరెక్టర్ శ్రీ సిద్దికీ రాష్ట్రకమిషనర్ శ్రీ సిన్హా కూడా మాట్లాడారు.

'ఆకాశవాణి'లో నేటినుండి జిల్లాల వార్తాలేఖ

హైదరాబాద్, అక్టోబర్ 31

ఆకాశవాణి హైద్రాబాద్ కేంద్రం ఆంధ్ర ప్రదేశ్ అవతరణ దినమైన రేపటి నుండి జిలాలవార్తాలేఖను ప్రసారంచేస్తుంది రోజూవిడిచిరోజు దీన్ని ప్రసారంచేస్తారు ఉదయం 6.55 గంటలకు ఇది ప్రసారమవుతుంది ప్రసారపు వ్యవధి ఐదు నిమిషాలు

ఈ లేఖలోజిల్లాలోని అభివృద్ధికార్యక్రమాలు, సాంఘిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాలకు చెందిన అంశాలు ఉంటాయి

విజయవాడ, విశాఖపట్టణం కేంద్రాలనుండికూడా దీన్ని వినవచ్చు.

తాండవ ఆయకట్టు ప్రాంతానికి నీరు: మంత్రి స్పష్టీకరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 31

తాండవ రిజర్వాయర్ ఆయకట్టు ప్రాంతానికి వలసిన నీరును ఈవంతు కాలానికి విడుదల చేస్తారని మధ్యతరగతి నీటి పారుదల శాఖమంత్రి వి.కృష్ణమూర్తి నాయుడు నేడు స్పష్టం చేశారు.

కొన్ని పత్రికలలో వెలువడిన వార్తను ఈ రిజర్వాయర్ ఆయకట్టును స్థిరీకరించడంలో ప్రస్తుతం దీనిక్రింద సాగవుతున్న భూముల ప్రయోజనాలను ప్రభుత్వం విస్మరించలేదని శ్రీకృష్ణమూర్తి నాయుడు స్పష్టం చేశారు

ప్రస్తుతం తాండవ రిజర్వాయర్‌క్రింద సాగయ్యే 28వేల ఎకరాలభూమికి నాలుగు వందల క్యూసెక్కుల నీరు కావాలని ఈ నది మొత్తం పదిరోజుల ప్రాంతం 570 క్యూసెక్కుల చొప్పున ఈ రిజర్వాయర్ ఎగువనగల ప్రాంతం 170 క్యూసెక్కుల చొప్పున రిజర్వాయర్ దిగువనకల ప్రాంతాన్ని దృష్టిలోకి తీసుకొంటే ప్రస్తుత ఆయకట్టు ప్రాంతానికి 85 క్యూసెక్కుల నీరు సరఫరాచేసే కాలువని ఈమేరకు నీరునమ్మంటకాలం పొడవునా విడుదలచేస్తారని మంత్రి తెలిపారు.

తాండవ రిజర్వాయర్ దిగువనకల ఆయకట్టు ప్రాంతంలో సరిపడు నాటకం పూరి అయినదని, తాండవ రిజర్వాయర్‌లో నీరు నిలువచేయడంవల్ల ప్రస్తుత ఆయకట్టుకు నష్టం కలుగుతున్నదని వెలువడిన వార్త సరికాదని మంత్రి తెలిపారు.

బంగ్లాదేశ్ సందర్శనకు ఫోర్డ్‌కు ముజీబ్ ఆహ్వానం

ఢాకా, అక్టోబర్ 31 (పి టి ఐ)

అమెరికా అధ్యక్షుడు గెరాల్డ్‌ఫోర్డు వచ్చే సంవత్సరం బంగ్లాదేశ్ సందర్శిస్తారని బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి డాక్టర్ కమాల్ హుస్సేన్ చెప్పారు.

బంగ్లాదేశ్ సందర్శనకై అమెరికా అధ్యక్షుడు గెరాల్డ్ ఫోర్డుకు బంగ్లాదేశ్ ప్రధాని శ్రీ షేక్ ముజిబుర్ రహమాన్ ఆహ్వానం పంపారని, అమెరికా విదేశాంగశాఖ కార్యదర్శి డాక్టర్ హెన్రీకిసింజర్‌తో చర్చల సమయంలో ఆయన ఆహ్వానం అందజేశారని ఒక ప్రకటనలో తెలియజేసింది

అదనపు ఉత్పత్తులు ప్రభుత్వ పరంగా పంపిణీకి సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

జనంతసగర్, అక్టోబర్ 31

ఉర్వశిలో విద్యుత్పత్తికి పై అంశములను కొలంగుంటారు గనుక సిమెంటు కాగితాల మిగులబారు ఉత్పత్తులను పెంచి ఎక్కువగా ఉత్పత్తిచేసిన సరుకును ప్రభుత్వ పరంగా పంపిణీ చేయడానికి ఇవ్వాలని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నిన్న ఇక్కడ సూచించారు

కేశోరామ్ సిమెంట్‌ఫ్యాక్టరీ ఉత్పత్తి చేసే సిమెంటుకు 25మంది విద్యావంతులైన నిరుద్యోగులను స్టాకిస్టులుగా నియమించి పరిశీలించాలని అన్నారు జరుపుతున్న ఒక కొత్త పథకానికి పారితోషికం చేస్తూ ముఖ్యమంత్రి పై విధంగా అన్నారు

అదనపు ఉత్పత్తులను ప్రభుత్వపరం చేసే ఇదే పద్ధతిలో ఆ సరుకును పంపిణీ చేయడానికి ఏర్పాట్లుకూడా ఉపాధి సౌకర్యాలను కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన సూచించారు

ఫ్రెడ్ పేట్, పవిత్రరంగాలలోనూ, ఉమ్మడిరంగాలలోనూ పరిశ్రమలను వెలుగొందడానికి ముందుకువచ్చే వారందరికీ ప్రభుత్వం సహాయం చేస్తుందని శ్రీ వెంగళరావు అన్నారు

వ్యవసాయశాఖమంత్రి శ్రీ దొడ్డారావు సభకు అధ్యక్షతవహిస్తూ బాక్‌మార్కెటింగ్ నిరోధానికి కఠినచర్యలు తీసుకోవలని సూచించారు

సమ్మె చేసిన కార్మికులపట్ల మేనేజ్‌మెంట్లు కఠినసాధించే వైఖరిని అనుసరించరాదని ఆయన హితవు చెప్పారు

సమ్మె అయిదాన్ని విచక్షణాపాహితంగా ప్రయోగించరాదని ఆయన కార్మికులకు సలహాఇచ్చారు.

పాక్,బంగ్లా విభేదాల పరిష్కారానికి కృషి

ఢాకానుండి కరాచీవెళ్లేముందు పత్రికా గోష్ఠిలో కిసింజర్ ప్రకటన

ఢాకా, అక్టోబర్ 31 (రాయిటర్)

అమెరికా విదేశాంగశాఖ కార్యదర్శి డాక్టర్ హెన్రీకిసింజర్ వారంరోజుల భారత ఉపఖండంపర్యటనలోదివిరిదశగా పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌కు బయలుదేరి వెళారు

బంగాదేశ్, పాకిస్తాన్‌మధ్యపరిష్కారం కాకుండా ఉన్న విభేదాలపై మరలతర్చలు ప్రారంభించే అవకాశాలకు గురించి పాకిస్తాన్ నాయకులతో చర్చిస్తానని డాక్టర్ కిసింజర్ ఇక్కడ సూచించారు.

బంగ్లాదేశ్ నాయకులతో మూడుగంటల సేపు చర్చలుజరిపిన అనంతరం డాక్టర్ కిసింజర్ పత్రికా ప్రతినిధులతో మాటాడుతూ బంగ్లాదేశ్ పాకిస్తాన్‌మధ్య గల విభేదాలను గురించి బంగ్లాదేశ్ నాయకులతో చర్చించాననీ, ఇస్లామాబాద్ నాయకులతో కూడా ఈ విషయాలనుగురించి చర్చిస్తానని అన్నారు.

డాక్టర్ కిసింజర్ బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్ విదేశాంగ మంత్రి డాక్టర్ కమాల్ హుస్సేన్‌లతో అధికారపూర్వాలో చర్చలుజరిపిన సందర్భంగా బంగ్లాదేశ్‌కు ఆహారపదార్థాల సరఫరా అభివృద్ధి రుణాల విషయంలో అమెరికా చేయగలిగిన సహాయమంతా చేసుందని హామీ ఇచ్చారు గతకొదినెలల్లో బంగ్లాదేశ్‌లో వరదలవల్ల ఆహారపదార్థాల కొరతవల్ల పలువురు మరణించిన పరిస్థితి దృష్ట్యా అమెరికా మరో లక్షటన్నుల గోధుమలను బంగ్లాదేశ్‌కు సరఫరా చేసుందని అమెరికా సహాయసంస్థ నిన్న రాత్రి ప్రకటించింది

ఇప్పటికే 6 వందల మిలియనడాలర్లకు మించిన సహాయం అమెరికానుండి లభించడం పట్ల బంగ్లాదేశ్ సంతృప్తిని వ్యక్తం చేసింది

నేడు పాకిస్తాన్‌లో డాక్టర్ కిసింజర్: పాక్ ప్రధాని భుట్టో మధ్యజరిగే చర్చలో పాకిస్తాన్ స్వాతంత్ర్యం భూభాగ పరిరక్షణ అమెరికా విదేశీక విధానంలో ప్రాముఖ్యత వహిస్తాయన్న విషయంపై అమెరికానుండి సహకారాలను గురించిన పనికూడా రాబట్టనున్నదని పత్రికా ప్రతినిధి తెలియజేశారని పాకిస్తాన్ రేడియో నేడు ప్రకటించింది

అమెరికా పత్రికల వ్యాఖ్య

డాక్టర్ కిసింజర్ భారత పర్యటనపై అమెరికాలోని రెండు ప్రముఖ పత్రికల సంపాదకీయాలు రాస్తూ కిసింజర్ భారత్ పర్యటన ఉపఖండ దేశాలమధ్య సంబంధాలు మెరుగు కావడానికి దోహదం చేసిందని పేర్కొన్నారు

ఎమర్జెన్సీ రద్దు పెరగకుండా చూడటంలో ఇండియా తోడ్పాటు భారత ఆర్థిక విధానం, పరిపాలన ఆహార సమస్యలకు సంబంధించి రెండుపత్రికలసంపాదకీయాలు ప్రాముఖ్యత ఇవ్వగా, రెండు పెద్ద పత్రికలు మాత్రం దక్షిణ ఆసియాలో అమెరికా తన పలుకుబడిని పెంచుకొనడానికి ఈ పర్యటన దోహదంచేసిందని తమ సంపాదకీయాలలో వ్యాఖ్యానించాయి

అమెరికాలోని పత్రికలన్నీ డాక్టర్ కిసింజర్ ఢిల్లీ పర్యటనానంతర- విడుదలైన సంయుక్త ప్రకటనలోని ముఖ్యాంశాలను మొదటి పేజీలో ప్రకటించాయి. అయితే అమెరికా నుండి ఇండియాకు సహాయంగా అందించనున్న ఆహారధాన్యాల పరిమాణాన్ని కొన్ని పత్రికలు రెండు లక్షల టన్నులని తెలియజేయగా ఒక పత్రిక మాత్రం 10 లక్షల టన్నులకు మించి ఉంటుందని అధికార వర్గాలద్వారా తెలియవచ్చినట్టు ప్రకటించింది

అమెరికా నుండి పాకిస్తాన్‌కు అయుధాల సరఫరాకు ప్రస్తుతంలో ఎట్టి అవకాశము లేదని అనేక పత్రికలు రాయగా, వాషింగ్టన్ పోస్టు పత్రిక మాత్రం కొంత కాలం తర్వాత అమెరికాతిరిగి పాకిస్తాన్‌కు ఆయుధాలు సరావరా చేసే అవకాశం లేకపోలేదని రాసింది

భారత ఉపఖండంలో అమెరికా విదేశాంగ శాఖ మాజీ కార్యదర్శి డల్లెస్ అనుసరించిన విధానానికి స్వస్తి చెప్పినట్టు డాక్టర్ కిసింజర్ పర్యటన తెలియ జేసున్నదని భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ కిసింజర్ అనుసరిస్తున్న విదేశీక విధానం ఇండియా పాముఖ్యాన్ని సామాన్యపాయికి తగ్గింది వేసుందని భయపడుతున్నారని అమెరికా పత్రిక "వాల్టమోర్ సన్" వ్యాఖ్యానించింది

దక్షిణఆసియాలో ప్రభుత్వ విధానాలలో మార్పులదృష్ట్యా కిసింజర్ భారత పర్యటన ప్రముఖమైనదే అయితే ఇది ఇండియా ఇరాన్‌లప్లస్ మాతమేకాక పాకిస్తాన్, బంగ్లాదేశ్, రష్యా దైనాలతో సంబంధాల మెరుగుదల విషయంలో కూడా వర్తిస్తుంది అని క్రిస్టియన్స్‌సైన్స్ మానిటర్ పత్రిక రాసింది

అయితే అమెరికా నుండి ఇండియాకు సహాయంగా అందించనున్న ఆహారధాన్యాల పరిమాణాన్ని కొన్ని పత్రికలు రెండు లక్షల టన్నులని తెలియజేయగా ఒక పత్రిక మాత్రం 10 లక్షల టన్నులకు మించి ఉంటుందని అధికార వర్గాలద్వారా తెలియవచ్చినట్టు ప్రకటించింది

అమెరికా నుండి పాకిస్తాన్‌కు అయుధాల సరఫరాకు ప్రస్తుతంలో ఎట్టి అవకాశము లేదని అనేక పత్రికలు రాయగా, వాషింగ్టన్ పోస్టు పత్రిక మాత్రం కొంత కాలం తర్వాత అమెరికాతిరిగి పాకిస్తాన్‌కు ఆయుధాలు సరావరా చేసే అవకాశం లేకపోలేదని రాసింది

భారత ఉపఖండంలో అమెరికా విదేశాంగ శాఖ మాజీ కార్యదర్శి డల్లెస్ అనుసరించిన విధానానికి స్వస్తి చెప్పినట్టు డాక్టర్ కిసింజర్ పర్యటన తెలియ జేసున్నదని భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ కిసింజర్ అనుసరిస్తున్న విదేశీక విధానం ఇండియా పాముఖ్యాన్ని సామాన్యపాయికి తగ్గింది వేసుందని భయపడుతున్నారని అమెరికా పత్రిక "వాల్టమోర్ సన్" వ్యాఖ్యానించింది

దక్షిణఆసియాలో ప్రభుత్వ విధానాలలో మార్పులదృష్ట్యా కిసింజర్ భారత పర్యటన ప్రముఖమైనదే అయితే ఇది ఇండియా ఇరాన్‌లప్లస్ మాతమేకాక పాకిస్తాన్, బంగ్లాదేశ్, రష్యా దైనాలతో సంబంధాల మెరుగుదల విషయంలో కూడా వర్తిస్తుంది అని క్రిస్టియన్స్‌సైన్స్ మానిటర్ పత్రిక రాసింది

స్లిప్ పద్ధతికి లిఖిత పూర్వకంగా సమ్మతి

ఇండియన్ పైలెట్స్ గిల్డ్ తీర్మానం

బొంబాయి, అక్టోబర్ 31 (పి టి ఐ)

మూడునెలకంటే కొనసాగిన పైలట్ల సమ్మెకు దారితీసిన స్లిప్ సిస్టమ్ విషయంలో యాజమాన్యం కోరిన రీతిలో లిఖిత పూర్వకంగా సమ్మతి తెలియ పరచడానికి ఇండియన్ పైలట్స్ గిల్డ్ నేడు నిర్ణయించింది

లిఖిత పూర్వకంగా ఈ అంగీకారాన్ని గిల్డ్ అధ్యక్షుడు కెప్టెన్ ఎస్ ఎస్ నాగకర్ణి రాజీనామా చేశారు

తొమ్మిది వంసిదిగా కూడా ఆయనకు ఈ సమాచారం విజప్తి చేసింది

పైలట్ల సమ్మె కాలంలో ముసివేసిన కొన్ని విభాగాలు రేపటినుండి తిరిగి తెరవనున్నట్లు ఎయిర్ ఇండియా యాజమాన్యం ప్రకటించింది

పైలట్ గిల్డ్ అధ్యక్ష పదవికి కెప్టెన్ ఎస్ ఎస్ నాగకర్ణి రాజీనామా చేశారు

కొల్లేరు సరస్సుక్రింద భూములను పేదలకు పంచాలని విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబర్ 31 (పి టి ఐ)

కృష్ణా గోదావరి డేలాలోని కొల్లేరు సరస్సు క్రింది భూములను తుపతి లేని పేదలకు పంచిపెట్టే ఏర్పాట్లు చేయాలని పార్లమెంట్ సభ్యుడు శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు విజ్ఞప్తి చేశారు.

కొల్లేరు పదస్సుక్రింద 45 వేల ఎకరాల భూమి పశ్చిమ గోదావరి జిల్లాలోనూ 15 వేల ఎకరాల భూమి కృష్ణా జిల్లాలోనూ ఉన్నదనీ ఈ భూములను సాగు సాగు చేసిన పక్షంలో ఏడాదికి 10 లక్షల బస్తాల ధాన్యం ఉత్పత్తి జరుగవచ్చునని శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ పత్రికా ప్రతినిధులకు చెప్పారు.

కొల్లేరు ప్రాంతంలో వినోదయాత్ర పర్యాటకులు మత్స్య పరిశ్రమ అభివృద్ధికి ఉన్న అవకాశాలు దృష్ట్యా ఒక అభివృద్ధి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలన్న ఈ ప్రాంతం అభివృద్ధికి ప్రస్తుత బ్యాంకు నుండి నిధులకై ప్రయత్నించాలనీ ఆయన సూచించారు

ముఖ్యమంత్రి తర్వాత ఈ ప్రాంతం సందర్శించి తగు తర్వాలు తీసుకుంటారని నిశ్చయిస్తున్నానని ఆయన అన్నారు.

మహబూబ్ కాలేజి హైస్కూల్ మాజీ ప్రిన్సిపాల్ వీరాస్వామి మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

సికింద్రాబాద్, అక్టోబర్ 31

సికింద్రాబాద్ మహబూబ్ కాలేజి హైస్కూల్ రిటైర్ ప్రిన్సిపాల్ బి వీరాస్వామి నేడు ఇక్కడ గాంధీఆస్పత్రిలో గుండెపోటువల్ల మృతి చెందారు ఆయన వయస్సు 60 సంవత్సరాలు.

త్రివర్ణపతాకం

5వ పర్యాయ బెస్ట్ పోటీలో 3 గోల్స్‌తో అభిలాసియా జట్టు ఘనవిజయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, అక్టోబర్ 31

సుమారు 60వేల మందికి పైగా ప్రేక్షకులతో కిక్కిరిసిపోయిన లాల్‌బహాదుర్ స్టేడియమ్‌లో నేడిక్కడ హాకీ 5వ బెస్ట్ పోటీలో అభిలాసియా జట్టు భారతజట్టును 3.0 గోల్స్‌తో ఓడించింది

ఆటలో ప్రథమార్థం అత్యంత నిరుత్సాహకరంగా సాగినా, ద్వితీయార్థంలోనే అసియాజట్టు మూడు గోల్స్ చేయడంతో ఆట రక్తి కట్టింది

విరామానికి పూర్వం జరిగిన ఆటలో ప్రకాశస్ఫూర్తిమైన సంపుష్టం కానరాలేదుకాని ఆ పిమ్మట అభిలాసియా జట్టు క్రీడాకారులు విజృంభించి ప్రస్తుత బెస్ట్‌పోటీలలో ఓటమి నెరుగని తమ రికార్డు నిలబెట్టుకొన్నారు

సమీఉల్లా, రషీద్‌ల జంట ఎత్తుగడ వలంచడంతో అసియా జట్టు తొలిగోలు చేసింది ఆట ప్రథమార్థంలో ఎంతో నెమ్మదితో భారతజట్టు గోల్‌ను కాపాడిన గోల్‌కీపర్ జాన్ కొరియా వారి ఆకస్మికదాడి నుండికప్పుకోలేక పోయాడు అతడికి వారు ఆ అవకాశమే ఇవ్వలేదు.

ఆట ప్రథమార్థంలో భారత ఆటగాడు బలేసింగ్ చొరవవల్ల, నిస్సహాయుడైన సమీఉల్లా ద్వితీయార్థంలో ఈఅవకాశాన్ని అధిగమించి తన నైపుణ్యాన్ని ప్రదర్శించాడు

అభిలాసియా జట్టు భారత జట్టు కన్నా ఎంతో ఆధిక్యత కలిగినదైనా రైట్‌బ్యాక్ మంజూర్ లెఫ్ట్‌బ్యాక్ సుర్జిత్ ఏడు పెనాల్టీ కార్నర్లను వృథా చేసుకొన్నారు

ఆట ద్వితీయార్థంలో 28వ నిమిషంలో సుర్జిత్‌సింగ్ పెనాల్టీకార్నర్ ఉపయోగించి జట్టిని భారతజట్టు గోల్‌లోకి నెట్టాడు.

అలాగే భారతీయ ఆటగాళ్లు కూడా తమకు లభించిన మూడు పెనాల్టీ కార్నర్లను కూడా సద్వినియోగం చేసుకోలేక పోయారు

ఎడుటిపక్షం తుపానులా విరుచుకు పడుతున్నా, భారతజట్టుకు ఛెంచన బ్లేవ్‌సింగ్ ఓంకారంగ్ మిదల్ కిందూ తీవ్రంగా సమఉలాఇస్లాహుద్దీన్‌ధాటినిఎంతోచాకచక్యంతో ప్రతిఘటించారు అయితే అసియాజట్టు కెప్టెన్ అయిల్‌పాల్ వారి ప్రతిఘటనను వమ్ముచేసి తమ ఇద్దరు పార్శ్వర్థులైన వహనాత్, రషీద్‌లకు పదే పదే బంతి అందించారు.

ఇండియన్ ఫార్వర్డ్‌లలో అనిదమైన సమైక్య కృషి కానరాలేదు విలిప్ యథాశక్తిగా కృషిచేసినా గోవింద మామూలుగా చూపే చురుకుదనం ప్రదర్శించలేదు

ద్వితీయార్థంలో లెఫ్ట్ ఆడిన సమీఉల్లా వహనాత్ తోడ్పాటుతో భారతజట్టును నిస్సహాయులుగా చేశాడు. ఉద్రేకుడైన అస్లమ్ షేర్‌ఖాన్ ఆట ఎంతో నిరాశ కలిగించింది

మొదటి గోల్ తర్వాత 18నిముషాలకు రెండవ గోల్ అయింది.అజిత్‌పాల్ రెండవ గోల్ చేశాడు మరో నిముషంలోనే సుర్జిత్ పెనాల్టీ కార్నర్‌ను వ్యర్థపరచుకొని మూడవగోల్ చేశాడు

నగరంలో నేడు

సాయంత్రం 6గంటలకు సుల్తాన్ బజార్ డాక్టరవర్ వద్ద తెలంగాణా ఎన్ జి.వోల సంఘం ఆధ్వర్యాన "విరసనదినం" సభ జరుగుతుంది.

* * *

పనుకా రచయితల సంఘం ఆధ్వర్యాన ఉదయం 8 గంటలకు బేగంపేట్ శ్యామ్‌లాల్ బిల్డింగ్‌లోని "సమతా నివాస్"లో ఆంధ్ర ప్రదేశ్ అవతరణోత్సవం శ్రీ ఎస్. మహబూబ్ అధ్యక్షతన జరుగుతుంది.

జిల్లా కాంగ్రెస్ సభ్యుల జాబితా

(1వ పేజీ తరువాయి)

దేశ్వరరావు, ఎమ్ ఎ ఖాన్, ఎస్. బాబుదాస్ ఇ మహంతాజీ నారాయణరావు మహేందర్, వెంకటేశ్వరయాదవ్, వెంకటస్వామి, ఎమ్ బలరామ్, కె. వి. పండరినాథ్ జి స్వామి, సి. ఆర్. కృష్ణారావు, శివప్ప హరిశ్చంద్రర్ డి. యాదవరావు, ప్రొఫెసర్ ఆదమ్స్, పి ఉమామహేశ్వరరావు జావర్ అలీ, శ్రీరాములు, అమ్దయాల్, మహబూబ్ అలీ, హనుమంతరావు డి. వెంకటేశం, సత్యనారాయణ, బాగ లింగం, బి కిషన్, సికందర్ సూరి, శ్యామ్ సుందర్, అల్తాఫ్‌హుసేన్, అన్నం విశ్వనాథం, సి రామరాజు, మోహన్‌రావు, పెమ్మరాజు వెంకటరావు, దేవన్న కేశవరావు, సి. మల్లారెడ్డి, కె శేషగిరిరావు కొంపల్లి నరహరిరావు, జమాద

సం పదించండి **150 సంవత్సరాలు**

డాక్టర్ మాలిక్ ఆర్ ఎమ్ పి

బలము, శక్తి, అన్నివిధముల జీవితానందము సమృద్ధిగాను ప్రత్యేకంగాను దయచేయగల విప్పు ఇలు విద్య వృద్ధి 150 సంవత్సరాల నుండి వీరి వంశపారంపర్యమని మరువకండి

సం పదించుటవేళలు ఉదయం 9.00 నుండి 1.00 గంటలు సాయంత్రం 6.00 నుండి 8.00 గంటలు

మోడరన్ డిస్పెన్సరీ ఫోన్: 61401

మొదటి అంతస్తు వెంకటేశ్వరా కాంప్లెక్స్ పక్కన, నారాయణగూడ, హైదరాబాదు-29

నోటీసు

జి. సదాశివరెడ్డి C/o. హైదరాబాద్ ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్ బాలానగర్ హైదరాబాద్-500037

శ్రీ యమ్ విఠల్ (టి నం. 0848)

ఇంటి నం 8-4-883
ప్రేమ్‌నగర్ (ఎంగ్రగడ్డ)
హైదరాబాదు-18

21-9-74 వ తేదీ HE/PF/0848(W) కంబడుగల అర్జీపీటు ద్వారా నీపై నున్న వేరములను విచారణ జరుపుటకు 31-10-1974వ తేదీ ఉదయం 8.00 గంటలకు నిర్ణయించబడినది ఈ విషయమును నీకు 14-10-74వ తేదీ HE/PF/0848(W) నందుడుగల అక్నాలెడ్జిమెంటుతో కూడిన రిజిస్టరు పోస్టు ద్వారా తెలియపరచినాము అయినను నీవు విచారణకు హాజరుకాలేదు నీవు లేకుండా నీవే విచారణ జరిపి యుండవలసినది

కాని నీకు మరియొక అవకాశము నిచ్చుటకు, విచారణ 2-11-74వ ఉదయం 9.00 గంటలకు తాయిదా వేయబడినది

కావున 2-11-74 ఉదయం 9-00 గంటలకు ఫ్యాక్టరీలో నటిల్ ప్లాంటు వద్ద హాజరు కావలెను నీవు రానియెడల నీవు లేకుండానే "ఎక్సపార్టీ" విచారణ జరపబడునని గమనించవలయును

తాయిదా వేయబడిన సమయము తేదీ, ఫ్యాక్టరీ ప్రవేశ ద్వారము వద్దనున్న నోటీసు బోర్డులో ప్రకటింపబడి యున్నది.

జి. సదాశివరెడ్డి
(ఎంక్వయిరీ ఆఫీసర్)

ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
(రామగుండం డివిజన్: గోదావరి జిల్లా)

సివిల్ ఇంజనీరింగ్ శాఖ

TEL: "FERTRAM"

పి ఒ గోదావరి జిల్లా. జిల్లా కరీంనగర్, ఆ ప)

1. **టెండర్ నోటీసు**

నెం: ఆర్ జి ప/సి ఇ/16/74 తేది: 16-10-74

2 గోదావరి జిల్లాలో ఫెర్టిలైజర్ ప్రాజెక్టు దిగువన తెల్పిన పనికి సీలు డబ్బు డి: అన్వ్ పి డబ్బు డి: ఎమ్ ఇ ఎస్. రైల్వేశాఖ పభుత్వ సంస్థలోని సరిపడ తరగతి కంటాక్టర్లనుండి సీల్ బిడ్స్ రేటు టెండరు కోరబడుతున్నవి

క్రమ నెం:	పని పేరు	పనియొక్క అంచనా విలువ	టెండర్ డాక్యుమెంట్ ఖరీదు	ధరావతు పైకం	పూర్తి చేయ వలసినగడువు
1.	టౌన్‌షిప్ రోడ్స్-పేస్-II నిర్మాణము	3 42 లక్షలు	రూ: 15 మరియు అమ్మకం పన్ను	5,525/-	8 నెలలు

3 పైన పేర్కొన్న టెండర్ డాక్యుమెంట్ ఖరీదును రొక్కం రూపంలో కెల్లింది నిర్ణీత టెండర్ ఫారాలను కన్‌స్ట్రక్షన్ సూపరింటెండెంట్ నుండి 4-11-74 నుండి 26-11-74 వరకు ఉదయం 9.30 నుండి 12-30 మధ్యాహ్నం 2.00 నుండి 4.30 వరకు అన్ని పనిరోజులలోను శనివారాలు ఉదయం 9-30 నుండి 12.30 వరకు పొంది టెండరు పంపవలెను టెండర్ డాక్యుమెంటు 27-11-74 తేదీ మధ్యాహ్నం 15.00 గంటలవరకు పొంది అదేరోజు మధ్యాహ్నం, 15.30కు హాజరయ్యే టెండరుదార్లు లేదావారి అమోదిత ప్రతినిధులు సమక్షంలో తెరవబడును. టెండరు డాక్యుమెంటు పోస్టులో పంపబడవు మరియు మార్చకూడదు

4 అర్హులవగల టెండరుదార్లు పదరు పనులు చేయుటకు తగిన తమ పొదుపాన్ని రూపి చేయుటకు దాఖలా సాక్ష్యాధారాన్ని పంపవలెను లేని యెడల టెండరు డాక్యుమెంట్లు యివ్వబడవు.

కన్‌స్ట్రక్షన్ సూపరింటెండెంట్ తరపున

వ్యాపార విచారణకు సంప్రదించండి
సోల్ స్టాకిస్ట్ ఆంధ్రప్రదేశ్

నావెల్ ఏజన్సీస్

15.9.118. గౌలిగూడ రమన్ హైదరాబాద్-పోన్: 47071

స్టాకిస్ట్ అండ్ డీలర్స్: నిజామాబాద్: దేవ్ ఏజన్సీస్ బాయ్‌బార్. మెదక్: శ్రీ వెంకటేశ్వర మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్. టూ పాన్: మహబూబ్‌నగర్. ఎస్. ముత్యాల అండ్ సన్స్: మహబూబ్‌నగర్ పశ్చిమగోదావరి: బాలకృష్ణ ఏజన్సీస్: ఏలూరు కృష్ణాజిల్లా రామా ఎంటర్ ప్రైజెస్ కొత్తపేట నిజామాబాద్ కరీంనగర్: లక్ష్మీ సోర్స్ మంగళగిరి (ఆంధ్ర) ఆదిలాబాద్ సోర్స్, ఒరిసా, కాశీ: గంజాం జిల్లా) మెదినీపూర్ విజయ్ అండ్ సన్స్ బరంపురం

దక్షిణాఫ్రికా బహిష్కరణ తీర్మానంపై భద్రతామండలిలో మూడుదేశాల వీటో

ఐక్యరాజ్యసమితి అక్టోబర్ 31 (పి టి ఐ)

వర్ణ విచక్షణ విధానాలను కొనసాగిస్తున్నందుకు సమితియొక్క స్వాతంత్ర్యం ఇవ్వనందుకు గాను దక్షిణాఫ్రికాను ఐక్యరాజ్యసమితి నుండి తక్షణం బహిష్కరించాలని అఫ్రికా దేశాలు నిన్న భద్రతా మండలిలో తీసుకు వచ్చిన తీర్మానం అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ వీటోతో వీగిపోయినది

పశ్చిమ దేశాలు తమ ఉమ్మడి చర్యతో ఐక్యరాజ్య సమితిలో చర్చిత స్వేచ్ఛనిచ్చారు భద్రతా మండలిలో ఇంత వరకు ఏసమస్య పైనా మూడు దేశాలు ఏక కాలంలో వీటో చేయలేదు 1970లోను 1973లోను రోడీషియా దక్షిణాఫ్రికా సమస్యలపై అమెరికా, బ్రిటన్ దేశాలు ఏకకాలంలో వీటో చేయగా 1948లో స్పెయిన్ పనిని వ్యతిరేకిస్తూ ఫ్రాన్స్, రష్యాదేశాలు వీటో చేసాయి

మూడు దేశాలు వీటో చేయడాన్ని బట్టి దక్షిణాఫ్రికా బలంగల దేశాలు మిత్రులని తెలుస్తున్నదని, అయితే దక్షిణాఫ్రికా మన వోటు త్వరలో వే సంపాదించగలమని కెన్యా రాయబారి అన్నారు

కెన్యా, మారిటానియా, కామరూన్ దేశాలు పరిశీలనకు ఈ తీర్మానాన్ని మెజారిటీ దేశాలు బలపరచాయి

దక్షిణాఫ్రికాతో ఐక్యరాజ్యసమితిలోగల సంబంధాలను పరిశీలించవలసినదిగా జనరల్ అసెంబ్లీచేసిన సిఫారసు పై భద్రతా మండలిలో సుదీర్ఘ వాదోపవాదాలు జరిగిన తర్వాత ఇండియాతో సహా 37 దేశాలు పాల్గొన్నాయి తర్వాత పాల్గొన్న దేశాలన్నీ దక్షిణాఫ్రికా జాతివివక్షవిధానాలను నిశితంగా విమర్శించాయి

దక్షిణాఫ్రికాను బహిష్కరించడం వల్ల సమస్య పరిష్కారం కాదని పశ్చిమదేశాలు అభిప్రాయపడ్డాయి

యువజన సమస్యలపై నవంబర్ 10, 11 తేదీలలో చర్చాగోష్ఠి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ అక్టోబర్ 31

రాష్ట్రప్రభుత్వ యువజన సంక్షేమశాఖ ఆధ్వర్యాన వచ్చే నవంబర్ 10,11 తేదీలలో వివిధ యువజన సమస్యలపై ఒక చర్చాగోష్ఠి జరుగుతుంది

ముఖ్యమంత్రి శ్రీ జలగంరావు ప్రారంభించే ఈ చర్చాగోష్ఠికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలనుండి విద్యార్థి ప్రతినిధులు, ఇతర యువజనసంఘాల ప్రతినిధులు హాజరవుతారు

చైనా పోతున్న విషయం కిసింజర్ ముందేచెప్పారా

న్యూఢిల్లీ అక్టోబర్ 31 (పి టి ఐ)

డాక్టర్ కిసింజర్ గతసారి (1974లో) ఇక్కడికివచ్చినప్పుడు తాను చైనా వెళుతూ దారిలో ఇక్కడికివచ్చినట్లు ఇక్కడి ఎవరియినాతాతీయులకు చెప్పారా?

లోగడ ఆయన ఇక్కడికి వచ్చినప్పుడు ఇక్కడినుండి పాకిస్తాన్‌కు వెళ్ళి అక్కడనుండి చైనాకు రహస్యంగావెళ్ళి వచ్చారు

అయితే డాక్టర్ కిసింజర్ తాను ఈ విషయం అందరు కొంతమంది భారతీయ మేధావులకుముందే చెప్పాను కాని ఎవరూ దానిని పట్టించుకోలేదని నిన్నటి చర్చల సందర్భంలో చెప్పినట్టు తెలిసింది.

1971లో ఆయన ఇక్కడ వివిధస్థాయిలో జరిపిన చర్చలలో ఎక్కడా ఈ విషయం సూచన మాత్రంగా నయినా చెప్పలేదని మన అధికారి ప్రతినిధికరుచెప్పారు అయితే ఈ మేధావులలో పత్రికల వారు గానీ దౌత్యవిద్యార్థులు వారుగానీ ఇండి ఉండే ఈ విషయం తప్పక ఇతరులకు తెలిసి ఉండేదని ఆయన అన్నారు

నోటీసు

యస్ కె శర్మ C/o హైదరాబాదు ఇంజనీరింగ్ ఇండస్ట్రీస్ బాలానగర్ హైదరాబాదు-500037

శ్రీ జి అంజయ్య (టి-నం. 0783)

ఇంటి నం 128
బాలానగర్ టౌన్‌షిప్
హైదరాబాద్-37

19/21.9.74 తేదీ HE/PF/0733(W) నంబరు గల అర్జీపీటు ద్వారా నీపై యున్న వేరములను విచారణ జరుపుటకు 28.10.74వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటలకు సమయము నిర్ణయించబడినది ఈ విషయమును నీకు 21.10.1974వ తేదీ HE/PF/0733(W) నంబరుగల అక్నాలెడ్జిమెంటుతోకూడిన రిజిస్టరు పోస్టుద్వారా తెలియపరచినాము కాని నీవు విచారణకు హాజరుకాలేదు నీవు లేకుండా నీవే విచారణ జరిపి యుండవలసినది.

అయినను నీకు మరియొక అవకాశము నిచ్చుటకు, విచారణను, 2-11-74వ తేదీ ఉదయం 9.00 గంటలకు తాయిదా వేయబడినది

కావున ది 2.11.74 ఉదయం 9.00 గంటలకు ఫ్యాక్టరీలో, పాన్‌గూడ II వద్ద హాజరు కావలెను నీవు రానియెడల నీవు లేకుండానే ఎక్సుపార్టీ విచారణ జరుపబడునని గమనించవలయును

తాయిదా వేయబడిన తేదీ సమయము, ఫ్యాక్టరీ ప్రవేశ ద్వారము వద్దనున్న నోటీసు బోర్డులో ప్రచురింపబడియున్నది

యస్ కె శర్మ
(ఎంక్వయిరీ ఆఫీసర్)

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

(లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ 1956 చట్టం పకారం స్థాపితం)
హైదరాబాద్ డివిజనల్ ఆఫీస్

మేము శ్రీ శాంతిలాల్ జైన్ 7-2-766 పాత్ మార్కెట్, అశోక్‌నగర్, హైదరాబాద్ వారి పేర యిచ్చిన జీవిత బీమా పాలసీ నెం: 37868214 పోయిందని తెలియపరిచింది ఈ తేదీ నుండి నెలరోజుల లోపు అభ్యంతరములు రాని పక్షంలో డూప్లికేట్ పాలసీ యివ్వబడును

(సం) కె వి వై శాస్త్రి
డివిజనల్ మేనేజర్

పదేశం: హైదరాబాద్
తేదీ: 1-11-1974

(ఆర్-8556)

కాశ్మీర్ ప్రతిపక్షమారిస్తే దేశవ్యాప్త ఉద్యమం: అద్వానీ ప్రకటన

శ్రీనగర్ అక్టోబర్ 31 (పి టి ఐ)

కాశ్మీర్‌కు దేశంలోని ఇతర పాంతాలకు గల రాజ్యాంగ సంబంధాలను మార్చడానికి ఎట్టియత్నాలు జరిగినా జనసంఘ్ దేశవ్యాప్తంగా ఉద్యమం ప్రారంభించగలదని పార్టీఅధ్యక్షులు అద్వానీ నిన్న ఇక్కడ చెప్పారు

అబ్దుల్ కాశీమ్‌విధంగా కాశ్మీర్‌లో పూర్వపుపరిస్థితి పునరుద్ధరించడానికి ఎట్టియత్నాలు జరిగినా ప్రతిఘటించాలనే జనసంఘ్ నిర్ణయాన్ని పునరుద్ఘాటిస్తూ, అబ్దుల్లాతో మళ్ళీ చర్చలపం కాశ్మీర్‌రాష్ట్రములో రాజకీయంగా అస్థిర పరిస్థితి ఏర్పడినదని శ్రీ అద్వానీ అన్నారు.

షేక్ అబ్దుల్లా కాశ్మీర్‌లోయలో అధిక సంఖ్యాకులకు ప్రాతినిధ్యం వహిస్తున్నానని చెప్పుకోవచ్చుకాని, జమ్మూ, లడాక్ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు చెప్పుకోలేనని శ్రీ అద్వానీ అన్నారు

పత్రికాగోష్ఠికి హాజరైన శ్రీ బాజ్‌పేయి కూడా మాట్లాడుతూ కాశ్మీర్ భారత దేశములో అంతర్భాగమనీ, దీనిని ఎవ్వరూ మార్చలేరని అన్నారు

అబ్దుల్లాతో జరుపుతున్న చర్చలను గూర్చి పార్లమెంటుకు తెలియజేయాలని వారు కోరారు.

షేక్ అబ్దుల్లా అసులను ప్రకటించాలని కూడా వారు కోరారు.

శ్రీబాలాజీ ప్రైమరీస్కూలు సాంస్కృతిక సంఘం

సికింద్రాబాద్, అక్టోబర్ 31

సికింద్రాబాదులోని శ్రీ బాలాజీ కె జి ప్రైమరీస్కూలు యాజమాన్య సంఘం ఇటీవల సమావేశమై స్కూలుసాంస్కృతిక సంఘం కార్యవర్గానికి ఈ క్రింది వారిని ఎన్నుకొన్నారు

అధ్యక్షులు శ్రీ లెఫ్టినెంట్ కర్నల్ శ్రీ డి సంజీవరావు, ఉపాధ్యక్షులు ఆంధ్రభూమి దిన పత్రిక న్యూస్ ఎడిటర్ శ్రీ జి.ఎస్. వరదాచారి, కార్య నిర్వహణ కార్యదర్శి: శ్రీ జి. రామచంద్రరావు

కార్యవర్గ సభ్యులు: శ్రీయుతులు సంగిశెట్టి రమపతిరావు, గంధంశాంతారామ్, రామాయణం లక్ష్మీనర్సింహం, బిల్లరి రంగారావు గరిమెళ్ళ నరసింహారావు

ప్రత్యేకతగ్గింపుఅమ్మకం!

నైలాన్ సాక్స్, నైలాన్ మరియు ఉలెన్‌వస్త్రాలతోసహా మా సుప్రసిద్ధ హోయిజరీ వస్తువుల అన్నిరకాలపై

19.10.1974వ తేదీ నుండి
16-11-1974వ తేదీవరకు

దిగువ తెల్పిన మాషాపులలో 10% వరకు ప్రత్యేక పండుగ తగ్గింపు లభింపజేస్తున్నాం!

ది ఫోనిక్స్ అండ్ డాన్ మిల్స్ రిటైల్ షాప్

9/18 మహాత్మాగాంధీ రోడ్, సికింద్రాబాదు-3 (ఆం.ప్ర)

షాప్-సాయిల్ మరియు కొంతవరకంపస్తువులపై అవకతంగా 10%తగ్గింపు ఇవ్వబడును

హెచ్ ఓ

ది డాన్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

పెరూనవ్ రోడ్, లోయర్ పారెల్, బొంబాయి-400013.

(PRAVIN INDIA)

ప్రాజెక్టు కార్యాలయం: లార్జి స్కేల్ షీప్ బ్రీడింగ్ పరం: మామిడిపల్లి

టెండర్ నోటీస్

పొలంలో ఎక్కువగా పెరిగిన గ్రాస్ కంటగొనుటకు అవిభాజ్యగల పార్టీలు తమ సీలు చేసిన టెండర్లు ప్రాజెక్టు ఆఫీసర్ లార్జ్ స్కేల్ షీప్ బ్రీడింగ్ పారం మామిడిపల్లి 4-11-74 తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు పంపవలెను

టెండరుదారు దరావతు పైకం రు: 2,000/- 343 సివిల్ డిపాజిట్లు, 3. డిపాజిట్లు, అడ్వాన్సులు. బి డిపాజిట్స్: వడ్డీ లేదని పెర్మనెంటి డిపాజిట్లు (3 ఎకరాలు పదుకు సేవింగ్ బ్యాంక్ అకౌంటు హైదరాబాద్‌లో ప్రాజెక్టు ఆఫీసర్ లార్జ్ స్కేల్ షీప్ బ్రీడింగ్ పారం, మామిడిపల్లి హైదరాబాద్ వారి పేర కట్టింది, చలాన్ మాత్రమే టెండరుకు జతపరుచవలెను. దరావతు కరెన్సీలో వడ్డీ కలిగియున్న పెర్మనెంటి లేదా అసంపూర్ణ డిపాజిట్ జేసినా పూర్తిగా నిరాకరించబడును.

టెండర్లలో రేటు అంకెలు, అక్షరాల్లో పేర్కొనాలి. ఆలస్యంగా వచ్చినా, దరావతు కట్టింపకపోయినా టెండర్లు నిరాకరించబడును.

నిబంధనలతో టెండరు డాక్యుమెంట్లు ప్రాజెక్టు ఆఫీసర్ కార్యాలయం, లార్జ్ స్కేల్ షీప్ బ్రీడింగ్ ఫారం, మామిడిపల్లి (వయా) శేరవగిరి, హైదరాబాద్-500005 నుండి 4-11-74 మధ్యాహ్నం 12.00 గంటలవరకు పని వేళల్లో రు. 5-15 ఇ తెల్లించి పొందవచ్చును ఎది వరిస్తిరుల్లోను. యా పైకం వాపసుయివ్వరు.

ఏకారణం చూపక ఏ టెండరయిన లేదా అన్ని టెండర్లు నిరాకరించుటకు ప్రాజెక్టు ఆఫీసర్ హక్కుకలిగియున్నారు.

ప్రాజెక్టు ఆఫీసర్
లార్జ్ స్కేల్ షీప్ బ్రీడింగ్ పారం
మామిడిపల్లి, హైదరాబాద్

(DIPR & T: 646/74)

ధనరా-దివాళి డ్రా 10-11-74

మొత్తం బహుమతుల విలువ రు. 17,32,800 లు

ఒక గొప్ప బహుమతి రు.5,00,000లు

కర్నాటక రాష్ట్ర లాటరీ

65 వ డ్రా

5 ప్రథమ బహుమతులు ఒక్కొక్కటి రు. 1,00,000లు

5 ద్వితీయ బహుమతులు ఒక్కొక్కటి రు. 10,000 లు

5 తృతీయ బహుమతులు ఒక్కొక్కటి రు. 5,000 లు

120 చతుర్థ బహుమతులు ఒక్కొక్కటి రు. 1,000 లు

200 పంచమ బహుమతులు ఒక్కొక్కటి రు. 500 లు

అదనంగా 6,400 ఇతర బహుమతులు

గొప్ప బహుమతి. మొదటి అయ బహుమతులు గెలుపొందిన టిక్కెట్లకు మాత్రమే, వెనుకగల టిక్కెట్లకు కన్సోలేషన్ బహుమతులు

అధిక ఎక్కువ కన్సోలేషన్ బహుమతులు ఇస్తున్న లాటరీ

క్రమం తప్పకుండా కన్సోలేషన్ బహుమతులిస్తున్న లాటరీ

బహుమతుల చెల్లింపులను అతి త్వరితంగా పరిష్కరిస్తున్న లాటరీ

మైసూరు సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్
(లాటరీ డివిజన్) "హరివిజన్" 36, కన్నింగ్‌హామ్ రోడ్, బెంగుళూరు-560052. టెలిఫోన్: 36713

భారత దేశంలో నిర్మించబడింది ప్రపంచమంతటి కోసం మరియు మీ కోసం



క్రొత్త **ఫిన్స్** డిలక్స్ 4

భారతదేశంలో అత్యధికంగా అమ్ముడు పోయే ఎగుమతి కనువగు మాడల్
సరిక్రొత్త అత్యుత్తమ ట్రాన్సిస్టర్

క్రొత్త ఫిన్స్‌తో విన్నారా ఎప్పుడైనా? విన్నారంటే ప్రపంచంలో గల అన్ని స్టేషన్లను పట్టుకొనే ఈ పోర్టబుల్ భారతీయ ట్రాన్సిస్టర్ విదేశాల్లో ఎంతో ఎక్కువగా కోరబడుచుండుట సమంజసమే అని మీరు తూచ సమ్మతించెదరు

ప్రపంచమంతటా జనులు దీనిని ఆనందంగా వినగోరుచున్నట్లు ఎందుకో తెలుసా, దీనిలో మీమనోరంజకమైన స్వరాన్ని ఎన్నుకొనుటకు మరియు స్వరమును విస్తృత ప్రేమిని పొందే విధిత్తం ప్రత్యేక ఐ.ఎస్. సర్క్యూట్ అనుకూలతగలదు. దానితో పాటు సమ్మోహకమైన సాలిడ్-స్టేట్ సాధనాల శక్తి 10 పెటీ లోపైన అధిక శక్తిగల స్పీకర్ మరియు ఒక అధికమందమైన శుద్ధరాగి ఏరియల్. 700 మి.వాట్లకు మించిన వినిపించే శక్తి బ్యాటరీ వోల్టేజి తగ్గినప్పటికి స్పష్టమైన మధుర స్వరం కోసం నిలకడైన డయోడ్. ఇంతేకాదు, నిజంగా దీనిరాజ విరుద్ధుడు తగిన సుందరాకారం, కూడా.

నేడే ఒక ఫిన్స్‌ను గొనిపోయి మీ గృహమును శోభాయమాన మొనరించుకోండి. ప్రపంచమంతటా గల సంగీత ప్రియులు అటులనే చేయుచున్నారు.

ఫిలిప్స్

ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్

శ్రేష్ఠమైన, మేలు రకం లుంగీలు కొనదలచే యెడల

"అమన్ బ్రాండ్"ను అడగండి

మారి • షాహి • మాలిక్ • జనత

లుంగీలు

చౌకధర, నాణ్యత, మన్నిక

మద్రాస్ లుంగీస్ సెంటర్

(చేనేత వస్త్రాలలో నిపుణులు)

బజార్, రతన్ టాకీస్ దగ్గర, పంజ్ మొహల్లా, అర్మాన్ ఎలక్ట్రో ప్రక్కన

హైదరాబాద్-500002

(Mirza & Sons)



డెగనైట్‌ని ఫిట్ చెయ్యండి.

అది అదనపు ఖర్చులేకుండ ఓవర్‌టైం పని చేస్తుంది.

పవర్ లీక్ అయ్యాడి సమస్యలు:

బ్యాటరీలన్నీ విరామ సమయంలో కూడా శక్తిని కోల్పోతాయి. అందుకే అవి శక్తిహీనమై పోతాయి. డెగనైట్ యొక్క 'లాంగ్ లాస్' ప్లేటులు సమర్థతతో శక్తిని నిలుపుకుంటాయి. మీ ఇంజన్ ఫైర్ అగుటకు అధిక శక్తి ఏర్పడిదిదే. మిగత బ్యాటరీలు చెయ్యలేని పనిదే!

క్లోరైడ్ గ్యారంటీ:

ప్రతి డెగనైట్ బ్యాటరీ క్లోరైడ్ వారిచే తయారై గ్యారంటీ కాబడినది. అందుకే విశ్వాసమునకు మరియు పెరపేర్పుకు ఉత్కృష్ట ప్రమాణములను మీరాశించవచ్చును.

హాట్ ఐస్ పాసింగ్: ప్రెసిడెంట్ ప్రీమియర్‌లో డెగనైట్ ఇత్తడి ఎలక్ట్రోడ్ ఉపకరణంగా బిగింపబడుచున్నది.



డెగనైట్‌కిదే సమయం
శక్తి నష్టము నరికట్టెడి
పొదుపైన బ్యాటరీ

క్లోరైడ్ ఇండియా లిమిటెడ్

కలకత్తా, బొంబాయి, న్యూ ఢిల్లీ, నాగ్‌పూర్, మద్రాసు, ఇలంతర్.

OPM 3742A/TEL

Printed by K. S. Pattabhiram, B.A. for the Proprietors of The Deccan Chronicle Press 34, Sarojini Devi Road, Secunderabad Managing Editor and Publisher K. S. Nanda gopal, L.M.E.E. Editor Gone Sanky

కాంగ్రెస్ వాదులపై జ్యోతిర్మయి బాసు ఆరోపణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 31 (పి టి ఐ)

కాంగ్రెసు గుండాలు తమను హత్య చేయగలరని బెదరిస్తున్నారని ప్రముఖ మార్క్సిస్టు నాయకురాలు, పార్లమెంటు సభ్యురాలు శ్రీ జ్యోతిర్మయిబాసు ఆరోపించారు

పార్లమెంటులో పబ్లిక్ అకౌంట్సు కమిటీ అధ్యక్షులయిన శ్రీ జ్యోతిబాసు నిన్న పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కలకత్తాలోని తమ నివాసంపై దాదాపు 26 మంది కాంగ్రెసు గుండాలు దాడిజరిపి తమ రోదనని తీవ్రంగా గాయపరిచారని, అనలు వారు తమపై హత్యా ప్రయత్నంతో వచ్చారని అన్నారు.

మార్క్సిస్టుపార్టీని తుడిచిపెడతామని కూడా వారు హెచ్చరించారని ఆయన అన్నారు.

ఈ కుట్రలు గురించి తమకాని శ్రీమతి గాంధీ ఇతర మంత్రులకు సత్యాలను తంతి ద్వారా తెలియ చేశామని, పశ్చిమ బెంగాల్ గవర్నర్‌కు కూడా స్వయంగా తెలియ చేశామని అయినా ఫలితం లేక పోయిందని, నిందితులపై ఇంతవరకూ ఎట్టి చర్య తీసుకోలేదని ఆయన అన్నారు

ఈ గూండాలు తమ ప్రయత్నాలను విరమించలేదని ఏ క్షణంలో నైనా తిరిగి తమపై దాడి జరుపవచ్చునని ఆయన అన్నారు

తాము నిన్న హరియానాలోని భజన్‌లాల్ నుండి ఢిల్లీకి తిరిగి వస్తుండగా తమను హత్య చేయాలని కుట్ర పన్నారని కాని ఆరు క్షణంలో ఆ ముఠాలో ఒక వ్యక్తి తప్పుకున్నందున వారి వర్గానికి విషయం మయిందని ఈ పథకాలకు తమకు వేర విరోధకులకు వారి నిశ్చిత పీయ వర్గాల ద్వారా తెలిసిందని ఆయన చెప్పారు.

అటార్నీ జనరల్‌గా నిరేన్ డే పునర్నియామకం

న్యూఢిల్లీ, అక్టోబర్ 31 (పి టి ఐ)

అటార్నీ జనరల్‌గా శ్రీ నిరేన్ దేను నవంబర్ 1వ తేదీనుండి మరి మూడేళ్ళ కాలానికి తిరిగి నియమించారు. 1968 నుండి ఆయన ఈ పదవిలో ఉన్నారు.

ఎదిరె చెన్నకేశవులు భార్యా వియోగం

హైదరాబాదు, అక్టోబర్ 31

శేష, పద్మశాలీయ మహాజనసభ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ ఎదిరె చెన్నకేశవులు భార్య శ్రీమతి సంపూర్ణమ్మ అనారోగ్య కారణంగా అక్టోబర్ 28వ తేదీ స్వర్గస్థురాలైనది. ఆమె వయస్సు 54 సంవత్సరాలు. ముగ్గురు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు.

రామగుండం నుండి కొత్తగూడెం వరకు నేరుగా రోడ్డునిర్మాణం

(ఆంధ్రదూత విలేకరి)

కరీంనగర్, అక్టోబరు 31

రామగుండంనుండి కొత్తగూడెమువరకు నేరుగా రోడు నిర్మిస్తామని, ముఖ్యమంత్రి వెంగళరావు నిన్న రామగుండం సమీపాన గోదావరిలని పాంతంలో ఒకటోకాం, ఇంక్లయిన్‌కు ప్రారంభోత్సవంచేసూ బాగానం తెలిపారు.

ఉన్నత రూపాయలతోనైన పెద్ద నిధితోనైనా గాని రాయల్టీ మినహాయించడంద్వారాగాని ఈ రోడునిర్మాణానికి అవసరమైన నిధులను సేకరిస్తామనీ నిర్మాణం మని వెంటనే ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు.

రామగుండం పాంతానికి మంచి తరిగిన వ్యక్తి కలదనీ త్వరలో రెండు రెట్లు పెంచగలమనీ పెగా బృహత్తర బాప విద్యుత్పత్తి ఉత్పాదక కేంద్రం త్వరలో ఇక్కడ వెలుస్తుందనీ ఈ విధంగా ఎంతో మందికి ఉద్యోగావకాశాలు లభించగలవనీ ముఖ్యమంత్రి అన్నారు

వ్యవసాయశాఖ మంత్రి శ్రీ కె కోట్లా రావు ఈ ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహిస్తూ గోదావరినదిపై రామగుండం వద్ద రోడు వంతెనను నిర్మించడం ఎంతైనా అవసరమని అన్నారు

సింగరేణి కాలరీస్ కంపెనీ కెయిర్మన్ శ్రీ కె ఎస్. రావన్ తొలుత ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు కంపెనీ జనరల్ మేనేజర్ శ్రీ కె ఆర్. సత్య నారాయణ కృతజ్ఞతలర్పించారు

ముఖ్యమంత్రి ఆ తరువాత ఎరువుల ఫ్యాక్టరీ వద్ద తొలగ్గ పడకోక నిధాగారికి శంకుస్థాపనచేస్తూ కరీంనగర్ జిల్లాలో వర్షపాతం సంవత్సరంలో నీటిపారుదల కవరేజి అభివృద్ధికి 88 లక్షల రూపాయలు కేటాయించినట్లు చెప్పారు

ఎరువుల కార్పొరేషన్ ఇక్కడ సంస్థకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేసారు. సంస్థ అధ్యక్షుడు శ్రీ కె. ఎం. జాన్ ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు

జిల్లాకు చెందిన కొందరు సభ్యులు ఉన్నతాధికారులు ఈ వేడుకలలో పాల్గొన్నారు.

కాష్ట్రంలో హత్యలపై మండలి ఆందోళన

హైదరాబాద్, అక్టోబర్ 31 (పి టి ఐ)

రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో గత కొంత కాలంలో జరిగిన హత్యల ఏ మేరకు విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి కృష్ణారావు తమ ఆందోళనను వ్యక్తం చేశారు

అర్ధాంతర ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పార్టీకి అద్వానీ సూచన

శ్రీనగర్, అక్టోబర్ 31 పి టి ఐ

లోక్‌సభకు అర్ధాంతర ఎన్నికలు జరుగవచ్చునని అందుకు సిద్ధంగా ఉండాలని జనసంఘ్ పార్టీ శాఖలను ఆదేశించి నట్లు పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎల్ కె అద్వానీ నిన్న ఇక్కడ చెప్పారు

అర్ధాంతర ఎన్నికలు జరుగబోవని కేంద్రమంత్రి ఇందిరాగాంధీ ప్రకటన చేసినప్పటికీ అర్ధాంతర ఎన్నికలు జరిగే అవకాశాలే అధికంగా ఉన్నాయని 1971లో పార్లమెంటు రద్దునకు సిఫార్సు చేయడానికి పదిరోజులముందుకూడా పదాని అలాంటి ప్రకటన చేశాని శ్రీ అద్వానీ అన్నారు.

పదిప్రధానాలను ఆశ్చర్యకర వరస్థితిలో పెట్టి ఎన్నికలు జరిపించాలనేది పదాని లక్ష్యమని, అందువల్ల ఎన్నికలు జరగవన్నట్లు ముందుగా అనకు కెప్పుడూ శ్రీ అద్వానీ అన్నారు.

యు. పి. లో 28 కోట్లు అదనపు పన్నులు

లక్నో అక్టోబర్ 31 (పిటిఐ)

ఉత్తరప్రదేశ్‌లో 28 కోట్ల 50 లక్షల రూపాయల మేరకు అదనపు పన్నులు విధించాలని గవర్నర్ డాక్టర్ కె.ఎన్. రెడ్డి నిన్న ఆర్డినెన్సు జారీ చేశారు రెండున్నర సెంట్ల వరకు భూకమతాలపై తిరిగి పన్ను విధించారు

ఆంధ్రప్రదేశ్ అవతరణ సందర్భంగా మంత్రుల సందేశాలు

హైదరాబాద్, అక్టోబరు 31

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంనుండి రేపటి 1వ తేదీ రాత్రి 7 గంటల తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, ఆర్థిక సమాచార పథకం మంత్రి శ్రీ పి. రంగారెడ్డి, విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం వి కృష్ణారావు సందేశాలు తెలుగులో ప్రసారం అవుతాయి. ఈ కార్యక్రమం హైదరాబాద్ కేంద్రం ఎ నుండి విజయవాడ, కడప, విశాఖపట్టణం కేంద్రాలనుండి వినవచ్చును.

నాగార్జునసాగర్ కళాశాలలో పార్ట్‌టైమ్ ఇంజనీరింగ్ కోర్సు

(ఆంధ్రదూత ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 31

ఇనహార్‌లాల్‌నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయానికి అనుబంధంగాఉన్న మూడు ఇంజనీరింగ్ కళాశాలలో ఈ సంవత్సరంనుండి డిప్లొమాలు ఇచ్చి ఉద్యోగుల నిమిత్తం పార్ట్‌టైమ్ డిగ్రీకోర్సులు ప్రారంభిస్తున్నారు. రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖమంత్రి శ్రీ లాట్టం శ్రీరామమూర్తి నిన్న ఇక్కడ పత్రికాగోష్ఠిలో ఈ విషయం ప్రకటించారు

హైదరాబాద్‌లోని నాగార్జునసాగర్ ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్‌లో 40మంది ఉద్యోగులకు డిప్లొమాదార్లకు పార్ట్‌టైమ్‌కోర్సులు ప్రారంభిస్తున్నారు.

కాకినాడకాలేజీలో సివిల్, ఎలక్ట్రికల్ మెకానికల్ ఇంజనీరింగ్ విషయాలలో మొత్తం 60మంది విద్యార్థులకు పార్ట్‌టైమ్ కోర్సుల శిక్షణనిస్తారు

అనంతపురం ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విషయాలలో 40మందికి శిక్షణనిస్తారు

ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక విశ్వవిద్యాలయానికి ఒక్కొక్కరికి 15 వేల రూపాయలను గ్రాంటుగాఇస్తున్నది.

జనరల్ మల్లోత్రా ఇ ఎం ఇ కేంద్రం సందర్శన

(ఆంధ్రదూత ప్రతినిధి)

హైదరాబాద్ అక్టోబర్ 31

దక్షిణ మండల సేనాని లెఫ్టినెంట్ జనరల్ ఓ పి మల్హోత్రా నిన్న ఇ ఎం ఇ సైనిక కళాశాలను, ఇ ఎం.ఇ కేంద్రాన్ని సందర్శించారు

కాలేజి కమాండెంట్ బిగేడియర్ కె నిరుతా జనరల్‌కు స్వాగతం పలికి అన్ని విభాగాలు చూపించారు.

జనరల్ మల్హోత్రా ఇ.ఎం.ఇ ఇంజనీరింగ్ విభాగాన్ని ఎలెక్ట్రికల్ విభాగాన్ని సందర్శించారు.

ఇ ఎం.ఇ. కేంద్రంలో కమాండెంట్ కర్నల్ డి ఆర్. గులాటి జనరల్‌కు స్వాగతం చెప్పారు.

సి. జగన్నాథరావు బొంతపల్లి భద్రకాళి దేవాలయ సందర్శన

బొంతపల్లి, అక్టోబర్ 31

మెదక్ జిల్లా, బొంతపల్లి గ్రామంలోని శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం ఆవరణలో కొత్తగా నిర్మించిన శ్రీ భద్రకాళి దేవాలయంలో ఇటీవల నవరాత్రి ఉత్సవాలు జరిగాయి.

ఇంటపగరాలతో పటాన్‌చెరు, మెదక్, నర్సాపూర్ తదితర ప్రాంతాల నుండి వందలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించారు.

తెలంగాణా ప్రజాకళ, అభివృద్ధి సంస్థల అధ్యక్షుడు శ్రీ సి జగన్నాథరావు కుటుంబ సమేతంగా వచ్చి అమ్మవారికి అర్చనలు చేయించారు.

బీహార్‌లో 30 లక్షల విలువ ఆహార ధాన్యాలు జప్తు

17 మంది తోకు వర్తకుల అరెస్టు

పాట్నా, అక్టోబరు 31 (పి టి ఐ)

పాట్నా నగరంలోని మూడు బోకు మార్కెట్లలో గత వారం రోజులలోను 28 లక్షల రూపాయల విలువ గల ఆహార ధాన్యాలను నిత్యావసర వస్తువులను స్వాధీనం చేసుకుని, పదిమంది పెద్ద వ్యాపారస్థులను అరెస్టుచేశారు

నగరంలోని అనేక గిడంగులకు సీలు వేశారు

అక్రమ నిల్వలను వెలికితీసే ఉద్యమం క్రింద రాష్ట్ర వ్యాప్తంగా జరిపిన దాడులలో భారీ ఎత్తున ఆహార ధాన్యాలను స్వాధీన చేసుకున్నారు

దర్భాంగ జిల్లాలో కోటీశ్వరుని అరెస్టు చేసి లక్ష రూపాయల విలువగల ఆహార ధాన్యాలను స్వాధీనం చేసుకున్నారు

రాష్ట్రం మొత్తంమీద 17 మంది పెద్ద వ్యాపారస్థులను అరెస్టుచేసి 30 లక్షల రూపాయల విలువ ఆహార ధాన్యాలు స్వాధీనం చేసుకున్నారు. ఒక్క గయ జిల్లాలో ఐదులక్షల విలువ ఆహారధాన్యాలు 'దొరికాయి' పిలిబీత్ జిల్లాలో రెండు లక్షల విలువ ఆహార ధాన్యాలు లభ్యం చేశారు.

వర్ధమాన దేశాలకు సహాయం

సమితి ఆర్థిక కమిటీలో తీర్మాన ఆమోదం

న్యూయార్క్, అక్టోబర్ 31 (యుపిఐ)

వర్ధమాన దేశాలకు తమకు సహాయాన్ని ఇవ్వజానికి మార్గాలను ఆలోచించడానికి గాను అంతర్జాతీయ సమావేశాన్ని ఏర్పాటు చేయవలసినదిగా కోరే తీర్మానాన్ని సమితి ఆర్థిక కమిటీ నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది

ఈ తీర్మానానికి అనుకూలంగా 112 ఓట్లు వచ్చాయి.

అమెరికా దీనికి ఆదేశాలు ఇంకా వచ్చినవి ఓటింగ్‌లో పాల్గొనలేదు. ఆర్థిక కమిటీ ఆమోదించిన ఈ తీర్మానాన్ని జనరల్ అసెంబ్లీలో ప్రతిపాదిస్తారు.

బంగ్లాదేశ్ పార్లమెంటు సభ్యుని అరెస్టు

ఢాకా, అక్టోబర్ 31 (రాయిటర్)

క్లాక్‌మార్కెటింగ్ జీవనావశ్యకసామగ్రి అక్రమవేత అరోపణపై బంగ్లాదేశ్ పార్లమెంటు సభ్యుడు దిలావర్ హుసేన్‌ను నిన్న అరెస్టు చేశారు.

ది ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్

హెడ్డాఫీసు: ట్రూప్‌బజార్: హైదరాబాద్

మెడ్యూల్డ్ బ్యాంక్

(డిపాజిట్లు త్వరితంగా అభివృద్ధి అయ్యేటోట బ్యాంక్ చేయండి)

హైదరాబాద్‌లోని బ్రాంచీలు:

(1) విద్యానగర్ (2) మలక్‌పేట (3) నారాయణగూడ

డిపాజిట్లపైన ఆకర్షణీయమైన వడ్డీరేట్లు

సేవింగ్స్ బ్యాంక్: సంవత్సరానికి 5½%

ఫిక్స్‌డ్ డిపాజిట్లు: సంవత్సరానికి 5 3/4% నుండి 10% వరకు

(డిపాజిట్ చేసిన గడువు ప్రకారం)

30-6-1974 నాటికి ఆర్థిక స్థోమత

	అక్షరం రూపాయల్లో
బాకీ వసూళ్ళు, రిజర్వులు:	618.37
డిపాజిట్లు:	2328.65
అప్పులు:	2964.97
పనిచేసున్న మూలధనం:	2926.78
నికరలాభం (ఆడిట్ బట్టి):	24.62

అభిలాషులు అన్ని విధములైన బ్యాంకింగ్ సర్వీసులకు హైదరాబాద్‌లోని మా ఏ శాఖాలయంలోనైనా సంప్రదించవచ్చును.

ఎ. వాసుదేవరావు, సర్వీస్-ఇన్-ఛార్జ్

పి.ఎస్. శ్రీనివాస్, మేనేజింగ్ డైరక్టర్

ప్రస్తుత ప్రభుత్వాన్ని తూలదోయుమని విజయలక్ష్మి పండిత్ ఉద్బోధ

న్యూఢిల్లీ, అక్టోబర్ 31 (పి టి ఐ)

ప్రస్తుత ప్రభుత్వాన్ని తూలదోయవలసిందిగా శ్రీమతి విజయలక్ష్మిపండిత్ నేడు ప్రజలను ఉద్బోధించారు

ఢిల్లీ పౌరమండలి ఏర్పాటుచేసిన సర్దార్ పటేల్ జయంతి ఉత్సవాలకు అధ్యక్షత వహిస్తూ ఆమె ఆవేశంగా కోరారు.

పటేలు తమపోలు శక్తితో ఎదిరించినా హతమార్చవచ్చునని ఆమె అన్నారు తమ కుమారుని స్వార్థానికి ఉపయోగించుకొనే వాళ్ళకు మళ్ళీమళ్ళీ అధికారం కట్టబెట్టరాదని ఆమె అన్నారు

దేశానికి సర్దార్ పటేల్ చేసిన సేవలను ప్రస్తావించి ఈవాటి రోజు పరిస్థితులన్నింటిని సర్దార్ పటేల్ నుండుగానే ఊహించగలిగారని శ్రీమతి విజయలక్ష్మి పండిత్ అన్నారు

సర్దార్ పటేల్ దూరదృష్టిని దోషను తప్పి నప్పుడిలా జరిపడుతూనే ఉన్నామని ఆమె అన్నారు. కేవలం నినాదాలతో మాత్రమే పరిస్థితులను ఎన్నుకోలేమని ఆమె ప్రజలను ఉద్బోధించారు

నగరంలో వీరశైవ పత్రిక ఆవిష్కరణ

హైదరాబాద్ అక్టోబర్ 31

'వీరశైవధర్మ తత్వ ప్రకాశిక' అనే శ్రీ మాసపత్రికను శ్రీ మాడపుటోంబప్ప బడేకల ఇక్కడ ఆవిష్కరించారు

నగర వీరశైవ సమాజం అధ్యక్షుడు శ్రీ నేతి శ్రీశైలం సభకు అధ్యక్షత వహించారు పత్రిక సంపాదకుడు పండిత రాజ వీరదేవర శ్రీయుతులు విశ్వేశ్వరరావు, శ్రీనివాసరావు మదపూర్‌కర్ పాటిల్ వీరభద్రగౌడ్ పురాణం వీరభద్రయ్య తదితరులు పాల్గొంగారు

గోదావరి డెల్టాలో రబ్బీ సేద్యం

ఏలూరు, అక్టోబర్ 31 (పి టి ఐ)

పశ్చిమ గోదావరి జిల్లాలోని గోదావరి డెల్టాలో అదనంగా 46800 ఎకరాలలో రబ్బీ సేద్యానికి అనుమతి ఇవ్వనున్నట్లు జిల్లాకలెక్టర్ టి కుమారస్వామి రెడ్డి తెలిపారు. ఈ డెల్టాలో సాధారణంగా రెండు లక్షల ఎకరాలలో రబ్బీ సేద్యం జరుగుతుంది ఇదికాక పెన పేర్కొన్న మేరకు అనుమతి ఇస్తారు

కృష్ణా తూర్పు డెల్టాలో అదనంగా 18 వేల ఎకరాలలోను రబ్బీ సేద్యానికి అనుమతి ఇస్తున్నారు

ఛార్టెడ్ అకౌంటెంట్ల సంస్థ అధ్యక్షునికి నగరంలో సన్మానం

(ఆంధ్రదూత ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 31

ఛార్టెడ్ అకౌంటెంట్ల ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షులు శ్రీ ఎన్ సి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు శ్రీ పి ఎస్ నారాయణబాలాజీ హోటల్ సరోవర్‌లో గత శుక్రవారంనాడు స్థానిక శాఖ ఆధ్వర్యంలో సన్మానం జరిగినది

ఛార్టెడ్ అకౌంటెంటు తమ ధర్మం నిర్వహించడంలో వృత్తి ప్రమాణాలను పాటించాలని ప్రమాణంపై తమకు గల విద్యుక్త ధర్మాన్ని విస్మరించరాదని శ్రీ కృష్ణన్ అన్నారు

1975 వి జనవరిలో ఆసియా దేశాల ఛార్టెడ్ అకౌంటెంట్ల సమాఖ్య ఢిల్లీలో జరపడానికి అంతర్జాతీయసంస్థ అంగీకరించిన దని ఆయన చెప్పారు

స్థానిక శాఖ అధ్యక్షులు శ్రీ వి బసవరాజు స్వాగతం చెప్పారు శ్రీ పి వేణుగోపాల్ అధ్యక్షత వహించారు. శ్రీ ఎన వి పురుషోత్తమరావు సందర్భ సమర్పణ చేశారు

కడపజిల్లాగ్రామంలో దొమ్మి: ముగ్గురి మృతి

(ఆంధ్రదూత ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 31

కడపజిల్లా సగడపల్లిగ్రామంలో గత సోమవారంనాడర్ధరాత్రి రెండువరాలమధ్య జరిగిన దొమ్మిలో ముగ్గురు దనిపోయారు మరినలుగురు గాయపడారు

కె జాతిరెడ్డి అ భ్రాతి రెడ్డి మరి పది మంది గుర్తుతెలియని ఆగంతకులు గొడ్డళ్ళతో మరియు పిస్తోలుతో పి దాడి జరిపి ఒకరికొకరు అందిన సమాచారం మేరకు తెలుస్తున్నది పాతకక్షలే ఈ కుటుంబపక్షకు కారణమని తెలుస్తున్నది.

బాబాయిలో బారువాకు ఘనస్వాగతం

బొంబాయి, అక్టోబర్ 31 (పి టి ఐ)

శ్రీ దేవకాంత్‌బారువా కాంగ్రెసు అధ్యక్షపదవిని స్వీకరించిన తర్వాత తొలి సారి ఈరోజు ఉదయం నగరానికి వచ్చినప్పుడు బొంబాయి ప్రదేశ్‌కాంగ్రెస్ కమిటీ ఆయనకు ఘనస్వాగతం ఇచ్చినది వి పి సి.సి. అధ్యక్షుడు రజనీపటేల్ కూడా విమానాశ్రయానికి వచ్చారు విదేశాంగశాఖ మంత్రి శ్రీ వై బి. చవాన్ అదే విమానంలో వచ్చారు

650 మంది డెలిగేట్లు పాల్గొన్న తెలుగు బాలల సమ్మేళనం

హైదరాబాద్, అక్టోబర్ 31

గతవారం రెండుగు రోజులపాటు నగరంలో జరిగిన బాలల దినోత్సవాలకు 88 బాలల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు వివిధ పాంతాలనుండి 650 మంది డెలిగేట్లు హాజరైనారు సానితంగా పది సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

ఆహ్లాద సంఘం ఈ సమ్మేళనంతోసం విస్తృతమైన సన్నాహాలు చేసింది ఆదివారోజులపాటు 8 మందివంటలాకు 16 మంది వడనవారు. 8 మంది ఇతరపనివాళ్ళు కాకుండా 40మంది బాలబాలికల డెలిగేట్లకు సౌకర్యాల సమకూర్చడంలో తోడ్పడారు

అత్తిలి, పాంకొలు వాణిజ్యసుందరలు పశ్చిమగోదావరి జిల్లా సంఘం, హైదరాబాద్ దాన్యం పంకుల సంఘం ఇతరులు ఈ సమ్మేళనానికి కావలసిన సర్వ వర్తులసంఘం సంబంధాలను సమకూర్చడంలో తోడ్పడారు సమ్మేళనం సందర్భంగా వీధి సరవరాకు ప్రత్యేక ఏర్పాట్లు జరిగాయి

డెలిగేట్ల భద్రతకుకూడా గట్టి ఏర్పాట్లు జరిగాయి అనుమతి పత్రాలు లేనిదే ఇతరులెవరినీ లోపలకు రానివ్వలేదు చాలామంది ముఖ్యులకు కూడా ఇలా ప్రవేశం నిరాకరించారు.

ఒక్క బినాకా టాప్ మాత్రమే మీకు

సంపూర్ణమైన నోటి రక్షణ నిస్తుంది

బినాకా టాపలోని ప్రత్యేకమైన పదార్థం ఎలా పని చేస్తుందో చూడండి

ఒక గాజా గిన్నెను తీసుకుని అందులో నీరు పోయండి ఆ నీరులో పొడి తీసికొని లోగ్గ నేక రంగు పొడరను చల్లరించండి

బినాకా టాపను కొంచెము నీటిలో తడిపి ఈ ద్రావకము యొక్క ఒక బొట్టుని గాజా గిన్నె మధ్యలో చెయ్యండి.

మీ కనులకు మీరే చూడండి, ఎంత వేగంగా బినాకా టాప్ అన్ని వైపులకు వ్యాపిస్తుందో.. మలినమును వీడగొట్టి, స్వచ్ఛమైన, శేలమైన ఉపరితలాన్ని కల్పిస్తుందో!

బినాకా టాప్ మీ నోటిలో ఈ విధంగా పని చేస్తుంది—దీనిలోని ప్రత్యేకమైన పదార్థం తక్షణం మీ నోటిలో అన్ని మూలలకు దొమ్మకుని పోతుంది...దంతక్షయ కారకములైన సూక్ష్మ జీవులను నిర్మూలించడానికి..దుర్వాసనను తొలగించడానికి...మరి సంపూర్ణమైన నోటి రక్షణ నివ్వడానికి.



బినాకా టాప్ మూత్ పేస్ట్

సంపూర్ణమైన నోటి రక్షణకు

ఆ పేరా ఉత్పత్తి